

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 411 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 5 మే 2025 | వెల : 4/-

# ఇంత మోసమా!



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు షాకింగ్ న్యూస్

వారి అనుమతులను రద్దు చేయాలని నిర్ణయం

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించని వారితో సమావేశాలు

ఆసక్తి చూపని వారి అనుమతుల రద్దు

రెండో విడత జాబితాను తయారు చేస్తున్న అధికారులు

ఇందిరమ్మ అర్జీదారుల్లో అనర్హులు

తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

జాబితా సిద్ధం చేసిన గృహనిర్మాణ శాఖ

ఆ జిల్లాల్లో ఇందిరమ్మ ఇళ్లకు అందని రుణాలు

పేదల సొంతింటి కల సాకారం అవుతుందా?

ఇందిరమ్మ పైలట్ ప్రాజెక్టులోనూ ముగ్గుపోయని వైనం

## అనర్హులే ఎక్కువ శాతం.. ఇంకా అందని రుణాలు

హైదరాబాద్

మొదటి విడతలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారుల్లో నిర్మాణ పనులు ప్రారంభించని వారితో గ్రామాల్లో సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వీరిలో ఇళ్లు నిర్మించుకోవడానికి ఆసక్తి చూపని వారు ఉంటే వారి నుంచి లిఖితపూర్వక ఆమోదం తీసుకుని వారి ఇంటి అనుమతులను రద్దు చేయాలని అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఇలా రద్దు చేసిన ఇళ్లను రెండో విడత జాబితాలో అర్హులకు కేటాయించేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

తెలంగాణ రాష్ట్రంలో మొదటి విడతలో అనుమతులు ఇచ్చిన మొత్తం 70,122 ఇళ్లలో 46,432 ఇళ్లకు మాత్రమే మంజూరు పత్రాలు ఇచ్చారు. ఇందులో 17,000 మంది మాత్రమే తమ ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు. మరో 29,000 మంది నిర్మాణ పనులను ప్రారంభించాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి 3,500 చొప్పున లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేస్తోంది. మరో వారం రోజుల్లో ఈ జాబితా పూర్తి అయ్యే అవకాశాలు ఉన్నాయి. మొదటి, రెండో విడతలు కలిపి నియోజకవర్గానికి మొత్తం 3,500 ఇళ్లు ఉండేలా జాబితా రూపొందిస్తున్నారు. మొదటి విడతలో మండలానికి ఎంపిక చేసిన ఒక్కో గ్రామాన్ని మినహాయించి మిగతా - మిగతా3లో




మిర్యాలగూడ

ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును అనుకున్న సమయానికి పూర్తి చేస్తామని, ఆగిపోయిన కందమల్ల ప్రాజెక్టును తిరిగి ప్రారంభిస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మిర్యాలగూడలో ఉమ్మడి నల్గొండ జిల్లా అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వం కేవలం కాళేశ్వరంపైనే ఎక్కువ దృష్టి పెట్టిందని, దక్షిణ తెలంగాణకు చేసిన అన్యాయం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. ఎస్ఎల్‌బీసీ, దేవాదుల ప్రాజెక్టులను పూర్తి చేయలేదని.. - మిగతా3లో



## 'అది నా బాధ్యత.. మీరు కోరుకున్నది కచ్చితంగా జరుగుతుంది'

- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు
- భారత్‌పై దాడులకు ప్రయత్నించేవారికి తగిన రీతిలో సమాధానం చెబుతాం
- దేశ సరిహద్దుల భద్రతతో పాటు సైనికులను కాపాడటం నా బాధ్యత
- దేశంపై దాడికి ప్రయత్నించేవారికి తగిన రీతిలో బదులివ్వడం నా విధి.

## మావోయిస్టులతో మాటల్లేవు... మాట్లాడుకోవడాల్లేవ్

- తుపాకీ వీడనంత వరకు మావోయిస్టులతో చర్చల ఊసే ఉండదు
- బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ సహా ఎంతో మంది నాయకులను మందుపాతరలు పెట్టి చంపినోళ్లు నక్సల్స్
- అమాయక గిరిజనులను ఇన్ ఫార్మర్ల నెపంతో అన్యాయంగా కాల్చి చంపి ఎన్నో కుటుంబాలకు మానసిక క్షోభ మిగిల్చినోళ్లు మావోయిస్టులు.
- కేంద్ర కులగణన నిర్ణయం చారిత్రాత్మకం. ఇది కాంగ్రెస్ విజయమని చెప్పడం విడ్డూరం.



కరీంనగర్

మావోయిస్టులతో చర్చలు జరిపే ప్రసక్తే లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్. తుపాకీ వీడనంత వరకు మావోయిస్టులతో చర్చల ఊసే ఉండదు అని స్పష్టం చేశారు. మావోయిస్టులతో మాటల్లేవు... మాట్లాడుకోవడాల్లేవ్ అంటూ వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్‌లోని కొత్తపల్లిలో హనుమాన్ విగ్రహాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ..'మావోయిస్టులతో చర్చల ప్రసక్తే లేదు. తుపాకీ చేతపట్టి అమాయకులను పొట్టనపెట్టుకున్నోళ్లతో - మిగతా3లో

## అందాల తారలు రామప్పకు రాబోతున్నారు



మిస్ వరల్డ్ పోటీలపై మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు

తమ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పోటీలు నిర్వహిస్తుంది

ములుగు జిల్లాకు పర్యాటకంగా ఎంతో ప్రాధాన్యత ఉంది

ములుగు

మిస్ వరల్డ్ పోటీలకు అందాల తారలు రామప్పకు రాబోతున్నారని మంత్రి సీతక్క తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తమ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పోటీలు నిర్వహిస్తుందని మంత్రి సీతక్క వెల్లడించారు. ములుగు జిల్లాకు పర్యాటకంగా ఎంతో ప్రాధాన్యత ఉందని మంత్రి సీతక్క తెలిపారు. అందుకే ఇక్కడ మోడల్ బస్టాండ్ నిర్మిస్తున్నామని అన్నారు. నిధులు ఇచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మంత్రి సీతక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంత్రి ప్రభాకర్, తాను అసెంబ్లీలో ఒకే బెంచ్‌లో కూర్చొంటామని అన్నారు. ఇవాళ(ఆదివారం)ములుగు జిల్లాలో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ పర్యటించారు. గట్టమ్మ ఆలయం నుంచి భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ర్యాలీలో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. రూ.5.11 కోట్లతో నిర్మిస్తున్న మోడల్ - మిగతా3లో

## మాకు కావాల్సింది భాగస్వాములు.. బోధకులు కాదు

భారత విదేశాంగ మంత్రి ఎన్ జైశంకర్



భారతదేశానికి భాగస్వాములు కావాలి.. అంతే కానీ బోధకులు అవసరం లేదు.

'మనం ప్రపంచాన్ని చూసినప్పుడు, భాగస్వాముల కోసం చూస్తాం

ముఖ్యంగా కొన్ని విదేశాలు చాలా బోధనలు చేస్తారు

కొన్ని యూరప్ దేశాలు ఇప్పటికీ ఈ సమస్యతో పోరాడుతున్నాయని నేను నమ్ముతున్నాను

# తీవ్ర అనారోగ్యంతో మూడేళ్ల బాలిక..
# జైన మతాచారం 'సంతార'తో మృతి

**భోపాల్:** మూడేళ్ల బాలికకు బ్రెయిన్ ట్యూమర్ ఉన్నట్లు వైద్య పరీక్షల్లో నిర్ధారణ అయ్యింది. శస్త్రచికిత్సతో పాటు చికిత్సలు విఫలమయ్యాయి. దీంతో మరణం అనివార్యమని భావించిన ఆ బాలిక తల్లిదండ్రులు జైన మతాచారాన్ని పాటించారు. స్వచ్ఛంద ఆమరణ నిరాహార దీక్షగా పేర్కొనే 'సంతార' వల్ల ఆ చిన్నారి మరణించింది. మధ్యప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. పియూష్, వర్ష జైన్ దంపతులు ఐటీ నిపుణులు. వారి మూడేళ్ల కుమార్తె వియానా జైన్‌కు గత ఏడాది డిసెంబర్‌లో బ్రెయిన్ ట్యూమర్ ఉన్నట్లుగా వైద్య పరీక్షల్లో నిర్ధారణ అయ్యింది. ఆ చిన్నారికి నిర్వహించిన సర్జరీ విఫలమైంది. కాగా, ఆ కుటుంబం ఆధ్యాత్మిక మార్గం వైపు మొగ్గు చూపింది. మార్చి 21న జైన సన్యాసి రాజేష్ ముని మహారాజ్‌ను వారు సందర్శించారు. తల్లిదండ్రులైన పియూష్, వర్ష జైన్ అనుమతితో వారి కుమార్తె వియానా జైన్‌తో 'సంతార' ప్రతిజ్ఞ చేయించారు. దీంతో స్వచ్ఛంద ఆమరణ నిరాహార దీక్ష పాటించిన కొన్ని నిమిషాలకు ఆ చిన్నారి మరణించింది. మరోవైపు 'జైన ఆచారం 'సంతార'ను ప్రతిజ్ఞ చేసిన ప్రపంచంలోనే అతి పిన్న వయస్కురాలిగా వియానాను 'గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్' గుర్తించింది. ఈ నేపథ్యంలో స్వచ్ఛంద ఆమరణ నిరాహార దీక్షకు సంబంధించిన ఈ జైన మతాచారం మరోసారి చర్చకు దారి తీసింది. కేవలం మరణానికి దగ్గరగా ఉన్నప్పుడు లేదా బాగా వృద్ధ్యంలో ఉండి మతాచారాలు పాటించలేనప్పుడు, నయం కాని రోగంతో బాధపడుతున్నప్పుడు మాత్రమే 'సంతార'ను ఆచరించాలని జైన మత గ్రంథాలు చెబుతున్నాయి. కాగా,



జైన మతాచారం 'సంతార' చట్టపరమైన సవాళ్లను కూడా ఎదుర్కొన్నది. సంతారను చట్టవిరుద్ధంగా పరిగణించాలని, భారత శిక్షాస్మృతి (ఐపీసీ) సెక్షన్ 306 ప్రకారం ఆత్మహత్యతో సమానం చేయాలని 2015లో రాజస్థాన్ హైకోర్టు తీర్పు ఇచ్చింది. స్వచ్ఛందంగా జీవితాన్ని ముగించాలన్న నిర్ణయం స్వీయ హాని అని ఆరోపించింది. దానిని మతపరమైన ఆచారంగా సమర్థించలేమని కోర్టు పేర్కొంది. మరోవైపు రాజస్థాన్ హైకోర్టు తీర్పుపై జైన సమాజం నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో నెల తర్వాత ఈ తీర్పు ఉత్తర్వులను సుప్రీంకోర్టు నిలిపివేసింది. మత స్వేచ్ఛ రక్షణ కింద సంతారాను జైనులు కొనసాగించడానికి సర్వోన్నత న్యాయస్థానం అనుమతించింది.

# తోకాడిస్తున్న పాకిస్తాన్..
# ఇగ్లా-ఎస్ మిస్సైల్స్‌ని సిద్ధం చేసిన భారత సైన్యం!

పహల్గాం తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. రోజురోజుకు పరిస్థితులు దిగజారుతున్నాయి. ఇప్పటికే సరిహద్దుల్లో పాకిస్తాన్ సైన్యం కవ్వింపులకు పాల్పడుతున్నది. ఈ క్రమంలోనే రష్యా నుంచి భారత్ ఇగ్లా-ఎస్ మిస్సైల్‌ని దిగుమతి చేసుకున్నది. అత్యవసర సమయాల్లో వినియోగించేందుకు భారత్ ఈ స్మాల్‌రేంజ్ మిస్సైల్‌ను దిగుమతి చేసుకుంది. దాంతో భారత గగనతల రక్షణ వ్యవస్థ మరింత పటిష్టం కానుందని ఆర్మీ వర్గాలు పేర్కొన్నాయి. సైన్యానికి ప్రభుత్వం ఇచ్చిన ఎమర్జెన్సీ ప్రొక్యూర్‌మెంట్ పవర్స్‌ని ఉపయోగించుకొని వాటిని కొనుగోలు చేశారు. వాస్తవానికి ఈ మిస్సైల్స్ కొద్దిరోజుల కిందటే భారత్‌కు చేరుకోగా.. ప్రస్తుతం పాకిస్తాన్‌తో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో సరిద్దులకు తరలిస్తున్నారు. ఈ మిస్సైల్స్ ఫైటర్ జెట్స్, ఛాపర్స్, డ్రోన్స్‌ని కూల్చొచ్చు. దాదాపు రూ.260 కోట్ల వ్యయంతో సైన్యం ఈ మిస్సైల్స్‌ని కొనుగోలు చేసింది. ఈ మిస్సైల్ పశ్చిమ సెక్టార్‌లో సరిహద్దుల్లో వాడేందుకు అనువుగా ఉండనున్నాయి. ఇవి ఇప్పటికే వాయుసేన అమ్ములపొదిలో ఉన్నాయి. ఫాస్ట్‌ట్రాక్ ప్రొక్యూర్‌మెంట్ కింద ఇటీవల కాలంలో ఆయుధాల విడిభాగాలు సైతం దిగుమతి చేసుకుంటున్నారు. దళాలను యుద్ధ సన్నద్ధతగా ఉంచేందుకు ఉపయోగపడుతున్నాయి. తాజాగా 48 లాంచర్లు, 90 ఇగ్లా-ఎస్ క్షిపణుల కోసం సైన్యం టెండర్ విడుదల చేసింది. వీటిని ఫాస్ట్‌ట్రాక్ ప్రొక్యూర్‌మెంట్ కిందే కొనుగోలు చేయనున్నారు. వీటితో పాటు తర్వాతి తరం ఇగ్లాలపై సైతం రక్షణశాఖ దృష్టి సారించింది. వీటికి లేజర్‌బీమ్ రైడింగ్ సామర్థ్యం ఉండడం విశేషం. 1990 నుంచి ఇగ్లా మిస్సైల్స్‌ని సైన్యం వినియోగిస్తున్నది. దేశీయంగా



ఉన్న సంస్థలు వీటిల్లో మార్పుతో ఇగ్లా-ఎస్ వెర్షన్ రెడీ చేశాయి. పాక్ సైన్యం పలు రకాల డ్రోన్లు, యూఏవీలు వినియోగిస్తున్న నేపథ్యంలో.. ఇగ్లా-ఎస్ మిస్సైల్ అవసరం భారత్‌కు ఎక్కువగా ఉండొచ్చని అంచనా. దేశీయంగా అభివృద్ధి చేసిన ఇంటిగ్రేటెడ్ డ్రోన్ డిటెక్షన్ అండ్ ఇంటర్‌డిక్షన్ సిస్టమ్‌కి చెందిన మార్క్-1ని సైన్యం మోహరించనున్నది. ఇది ఎనిమిది కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం నుంచి డ్రోన్స్‌ని అడ్డుకునే సామర్థ్యం ఉంది. ఈ వ్యవస్థలో డ్రోన్‌లను కూల్చే లేజర్ టెక్నాలజీ ఉంది. ఇటీవల జమ్మూలో ఈ వ్యవస్థను ఉపయోగించి పాకిస్తాన్ సైన్యం డ్రోన్‌ను ఆర్మీ వైమానిక రక్షణ విభాగం కూల్చివేసింది.జ

# మాకు కావాల్సింది భాగస్వాములు.. బోధకులు కాదు

**న్యూఢిల్లీ:** యూరోపియన్ దేశాలపై భారత విదేశాంగ మంత్రి ఎన్ జైశంకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ దేశాలు అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిపై ధ్వజమెత్తారు జైశంంకర్. యూరోపియన్ దేశాలు భారత భౌగోళిక రాజకీయ వైఖరిని ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తున్నాయంటూ విమర్శలు చేశారు. భారతదేశానికి భాగస్వాములు కావాలని, అంతే కానీ బోధకులు అవసరం లేదని చురకలంటిచారు. న్యూఢిల్లీలోని తాజ్ ప్యాలెస్ లో జరిగిన ఆర్కిటిక్ సర్కిల్ ఇండియా ఫోరం సమావేశంలో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఐస్లాండ్ మాజీ అధ్యక్షుడు గ్రిమ్సన్ తదితరులతో జరిగిన చర్చావేదికలో యూరప్ తీరును జైశంకర్ బహిర్గతం చేశారు. యూరప్ దేశాల నుంచి భారత్ ఏం కోరుకుంటుదని అడిగిన ప్రశ్నలో భాగంగా జై శంకర్ఇలా సమాధానమిచ్చారు. 'మనం ప్రపంచాన్ని చూసినప్పుడు, భాగస్వాముల కోసం చూస్తాం. ముఖ్యంగా కొన్ని విదేశాలు చాలా బోధనలు చేస్తారు, వాటిని సొంత దేశంలో ఆచరించరు. కొన్ని యూరప్ దేశాలు ఇప్పటికీ ఈ సమస్యతో పోరాడుతున్నాయని నేను నమ్ముతున్నాను' అని అన్నారు. ఇప్పుడు యూరప్ దేశాలు వాస్తవిక వైపు అడుగులు వేయగలరా లేదా అనేది చూడాలి. మనం భాగస్వామ్యాన్ని చేసుకోవాలంటే, కొంత అవగాహన




ఉండాలి, కొంత సున్నితత్వం ఉండాలి, పరస్పర ప్రయోజనాల పట్ల అవగాహ ఉండాలి, ప్రపంచం ఎలా పనిచేస్తుందో గ్రహించాలి, ఈ విషయంలో కొన్ని యూరప్ దేశాలు సమర్థవంతంగా ఉండగా, మరికొన్ని వెనుకబడి ఉన్నాయన్నారు. గతంలో కూడా యూరప్ దేశాల తీరుపై జైశంకర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వారి సమస్యల్ని ప్రపంచ సమస్యలుగా చూపిస్తారని, ప్రపంచ సమస్యల్ని మాత్రం వారు పట్టించుకోరంటూ వ్యాఖ్యలు చేశారు.

## రోడ్డుపై వెళ్తున్న కారు పేలి.. డ్రైవర్ సజీవ దహనం

**రాంచీ:** రోడ్డుపై వెళ్తున్న కారులో మంటలు చెలరేగాయి. కొన్ని క్షణాల్లోనే ఆ కారులో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలింది. దీంతో మంటల్లో కాలి డ్రైవర్ సజీవ దహనమయ్యాడు. ఇది చూసి అక్కడున్న జనం షాక్ అయ్యారు. జార?ండ్‌లోని జంషెడ్‌పూర్‌లో ఈ సంఘటన జరిగింది. కద్మా ప్రాంతంలో రోడ్డుపై వెళ్తున్న కారులో మంటలు వ్యాపించాయి. దీంతో డ్రైవర్ కారును రోడ్డుపై ఆపాడు. ఆ కారు డిక్కీలో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలింది. దీంతో ఆ మంటల్లో కారు కాలిపోయింది. కారు డ్రైవ్ చేసిన వ్యక్తి సజీవ దహనమయ్యాడు. ఈ సంఘటన చూసి అక్కడున్న జనం షాక్ అయ్యారు. కాగా, ఈ సంఘటన గురించి తెలిసిన వెంటనే పోలీసులు, ఫోరెన్సిక్ బృందం అక్కడకు చేరుకున్నారు. మృతుడ్ని సునీల్ అగర్వాల్‌గా గుర్తించారు. కారు పేలిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు ఈ సంఘటనకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.



## వక్ఫ్ చట్టం చట్టబద్ధతపై
## రేపు 'సుప్రీం'లో మళ్లీ విచారణ..!



కేంద్రం కొత్తగా తీసుకువచ్చిన వక్ఫ్ చట్టం రాజ్యాంగ చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపు సుప్రీంకోర్టు సోమవారం మరోసారి విచారణ జరుపనున్నది. గత విచారణ సమయంలో చట్టంలోని రెండు వివాదాస్పద నిబంధనలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు కేంద్రం హామీ ఇచ్చింది. మే 5వ తేదీ వరకు వక్ఫ్ ఆస్తులను డీనోటిఫై చేయబోమని కేంద్రం తెలిపింది. వక్ఫ్ కౌన్సిల్, బోర్డుల్లో ముస్లిమేతరులను నియమించొద్దని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించిన విషయం తెలిసిందే. గత విచారణ సందర్భంగా కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. అన్నిరకాలుగా జాగ్రత్తగా పరిశీలించిన తర్వాతే చట్టాన్ని రూపొందించినట్లు పేర్కొంది. ప్రభుత్వం పూర్తిస్థాయి వాదనలు వినకపోవడం సముచితం కాదని పేర్కొన్నారు. ఇవే పిటిషన్లపై బుధవారం సుప్రీంకోర్టులో వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా వక్ఫ్‌గా న్యాయస్థానాలు ప్రకటించిన ఆస్తులను ప్రస్తుతానికి వక్ఫ్ జాబితా నుంచి తొలగించొద్దని కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ప్రతిపాదించింది. వక్ఫ్ బోర్డులు, కేంద్ర వక్ఫ్ మండలిలో ఎక్స్-అఫీషియో సభ్యులు మినహా మిగతా సభ్యులంతా కచ్చితంగా ముస్లింలే అయ్యుండాలనీ చెప్పింది. మతంతో సంబంధం లేకుండా ఎక్స్ అఫీషియో సభ్యులను నియమించొచ్చని.. ఈ మేరకు వక్ఫ్(సవరణ) చట్టంలోని కొన్ని కీలక నిబంధనలపై స్టే విధించేందుకు ప్రతిపాదించింది. వక్ఫ్ (సవరణ) చట్టం-2025 రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన 72 పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖయ్యాయి. ఇప్పటికే పలుసార్లు విచారించిన సర్వోన్నత న్యాయస్థానం కేంద్రం విజ్ఞప్తి మేరకు గడువు ఇచ్చింది. తదుపరి విచారణను సుప్రీంకోర్టు మే 5వ తేదీకి వాయిదా వేసింది. సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ నేతృత్వంలోని ధర్మాసనం పిటిషన్లప విచారించనున్నది.


## 'అది నా బాధ్యత..
## మీరు కోరుకున్నది కచ్చితంగా జరుగుతుంది'



దిల్లీ: భారత్- పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న తరుణంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌పై దాడులకు ప్రయత్నించేవారికి తగిన రీతిలో సమాధానం చెబుతామని హెచ్చరించారు. దేశ సరిహద్దుల భద్రతతో పాటు సైనికులను కాపాడటం రక్షణ మంత్రిగా తన బాధ్యత అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పని తీరు, పట్టుదల గురించి అందరికీ తెలుసన్న రాజ్‌నాథ్.. ఆయన నాయకత్వంలో ప్రజలు కోరుకున్నది కచ్చితంగా జరిగి తీరుతుందని తాను హామీ ఇస్తున్నానన్నారు. ఇటీవల పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు, పాక్‌పై ప్రతీకార చర్యలను కేంద్రం పరిశీలిస్తున్న వేళ రాజ్‌నాథ్ వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. దిల్లీలో జరిగిన సంస్కృతి జాగరణ్ మహోత్సవ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "మన వీర సైనికులు ఎల్లప్పుడూ దేశ భౌతిక స్వరూపాన్ని కాపాడుతుంటే.. రుషులు, జ్ఞానులు దేశ ఆధ్యాత్మిక రూపాన్ని పరిరక్షిస్తున్నారు. ఒక వైపు మన సైనికులు యుద్ధ భూమిపై పోరాడుతుంటే.. సాధువులు జీవన భూమిపై పోరాడుతున్నారు. దేశ సరిహద్దుల భద్రతతో పాటు సైనికులను కాపాడటం నా బాధ్యత. దేశంపై దాడికి ప్రయత్నించేవారికి తగిన రీతిలో బదులివ్వడం నా విధి. మీకు మన ప్రధాని గురించి బాగా తెలుసు. ఆయన వర్కింగ్ స్టైలేంటో, పట్టుదల ఏంటో తెలుసు. ఆయన సారథ్యంలో మీరు కోరుకున్నది కచ్చితంగా జరుగుతుందని మీకు హామీ ఇస్తున్నా. భారత్ శక్తి సాయుధ దళాల్లోనే కాదు.. దాని సంస్కృతి, ఆధ్యాత్మికతలోనూ ఉంది" అని వ్యాఖ్యానించారు.

## కోహినూర్ వజ్రాన్ని భారత్‌కు తిరిగి ఇచ్చేస్తారా..?
## బ్రిటన్ మంత్రి ఏమన్నారంటే?

**దిల్లీ:** బ్రిటన్ మహారాణి కిరిటంలో పొదివి ఉన్న కోహినూర్ వజ్రం విశిష్టత గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. దానిని తిరిగి భారత్‌కు ఇచ్చేస్తారా? అన్న ప్రశ్నకు బ్రిటన్ సాంస్కృతిక, మీడియా, క్రీడల శాఖ మంత్రి లీసా నాండీ బదులిచ్చారు. భారత్, బ్రిటన్ మధ్య సాంస్కృతిక కళాఖండాల మార్పిడి కోసం ఉన్నత స్థాయిలో సంప్రదింపులు జరుగుతున్నట్లు చెప్పారు. అన్నీ సానుకూలంగా జరిగితే.. అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం రావొచ్చని నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. ఇదే అంశంపై భారత్ సాంస్కృతిక శాఖ మంత్రితోనూ చర్చించినట్లు చెప్పారు. అధికారిక పర్యటనలో భాగంగా ప్రస్తుతం లీసా నాండీ భారత్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా దిల్లీలో ఆమె మీడియాతో మాట్లాడారు. సృజనాత్మకత, సాంస్కృతిక, క్రీడా రంగాల్లో భారత్‌లో దృఢమైన భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నట్లు లీసా తెలిపారు. " సినిమా, టీవీ, మ్యూజిక్, క్రీడా రంగాల్లో బ్రిటన్ దూసుకుపోతోంది. ఆయా రంగాలకు సంబంధించిన బ్రిటన్ ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. భారత్ సహకరిస్తే.. వాటిని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్ల వచ్చన్న గట్టి నమ్మకం మాకుంది. అందుకు భారత్ కూడా మద్దతిస్తుందని ఆశిస్తున్నాం" అని లీసా తెలిపారు. భారత్ పర్యటన కోసం శుక్రవారం దిల్లీ చేరుకున్న ఆమె.. సాంస్కృతిక శాఖకు సంబంధించిన పలు ఒప్పందాల గురించి కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో చర్చలు జరుపుతున్నారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిపైనా ఆమె స్పందించారు. ఈ దారుణఘటనలో ప్రాణాలు కోల్పోయిన 26 మందికి నివాళులర్పించారు. ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని, ఉగ్రవాదం నిర్మూలనకు ప్రపంచదేశాలన్నీ కలిసి రావాలని పిలుపునిచ్చారు. కాగా, భారత్‌కు చెందిన 108 క్యారెట్ల విలువైన కోహినూర్ వజ్రాన్ని 1849లో మహారాజ్ దులీప్ సింగ్.. విక్టోరియా మహారాణికి ఇచ్చేశారు. అప్పటి నుంచి ఆ వజ్రం వారి ఆధీనంలోనే ఉంది. రాణి కిరీటంలో అమర్చారు. అయితే, దానిని తిరిగి తీసుకోవాలని భారత ప్రభుత్వం దౌత్యమార్గాల్లో ప్రయత్నించినప్పటికీ.. అది కార్యరూపం దాల్చలేదు.



# మూసీని మూసేస్తుంటే..
# కళ్లు మూసుకున్నారు

**హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వం మూసీ నది ప్రక్షాళనకు ప్రత్యేకంగా మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను 2017లో ఏర్పాటు చేసింది. నది బఫర్ జోన్ పరిధిలో 50 మీటర్ల వరకు, ఆ తర్వాత 100 మీటర్ల వరకు ఎలాంటి నిర్మాణాలకు అనుమతించకూడదని ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే నిర్మించిన దాదాపు 15వేల కట్టడాలను తొలగించాలనే ప్రతిపాదన ఉంది. కొత్తగా అనుమతులు ఇవ్వకూడదు. కానీ ఈ భవంతి నిర్మిస్తున్న పరిస్థితుల్లో మూసీ ప్రక్షాళన సాధ్యమవుతుందా అనే ప్రశ్న వ్యక్తమవుతోంది. అనుమతుల జారీలో హెచ్ఎండీఏలో భారీగా సొమ్ములు చేతులు మారి ఉంటాయన్న ప్రచారం జరుగుతోంది. దీనిపై రెవెన్యూ అధికారులను వివరణ అడిగితే న్యాయస్థానం ఆదేశాల ప్రకారం నిర్మాణం కొనసాగిస్తున్నారని చెబుతున్నారే తప్ప.. షరతులు పాటించని విషయంపై మాట్లాడడం లేదు.

**వివాదాల మధ్య..**

ఈ భవంతిని 9.19 ఎకరాల విస్తీర్ణంలోని పట్టాభూమిలో రెండు సెల్లార్లు, నాలుగు బ్లాక్‌లు, ఒక గ్రౌండ్ ఫ్లోర్, 38 అంతస్తులతో నిర్మిస్తున్నారు. నిబంధనల ప్రకారం బఫర్ జోన్ వదులుతున్నట్లు, అన్ని రకాల నిబంధనలు పాటిస్తున్నట్లు దరఖాస్తు చేయడంతో క్షేత్రస్థాయి పరిశీలన లేకుండానే అన్ని స్థాయిల అధికారులు అనుమతులు ఇచ్చేశారు. మూసీ నది ఆక్రమణపై ఫిర్యాదులు రావడంతో భవన నిర్మాణ అనుమతులు రద్దు చేస్తామంటూ 2023 ఆగస్టులో హెచ్ఎండీఏ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులకు సంస్థ ఇచ్చిన వివరణపై హెచ్ఎండీఏ సంతృప్తి చెందలేదు. సంస్థ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. తర్వాత అధికారుల నుంచి నివేదికను, సంస్థ నుంచి ఓ ప్రమాణ పత్రం తీసుకున్న న్యాయస్థానం ఆ మేరకు పిటిషన్‌ను మూసివేసింది. సంస్థ మళ్లీ నిర్మాణం ప్రారంభించింది.

**సంయుక్త కమిటీ ముఖ్య పరిశీలనాంశాలు ఇవీ...**

రెవెన్యూ, హెచ్ఎండీఏ, జలవనరుల శాఖ అధికారులు 29.5.24న క్షేత్రస్థాయిలో ఈ భవంతికి సంబంధించి సంయుక్త విచారణ నిర్వహించి నివేదిక ఇచ్చారు. పట్టాభూమి 9ఎకరాల 19 గుంటల్లో నది వైపు 50 మీటర్ల వరకు బఫర్



జోన్ వదలాల్సి ఉంది. అంటే దాదాపు 3ఎకరాల 9గుంటల స్థలం బఫర్ జోన్ కింద ప్రభావానికి గురవుతుందని నివేదించారు.

నదిని ఆక్రమించి నింపిన వ్యర్థాలను, నది మధ్యలో వేసిన భవన నిర్మాణ వ్యర్థాలను తొలగించాలని, ఒక కాంటా, మిక్సింగ్ ప్లాంటు(బాచింగ్) బఫర్ జోన్‌లో ఉన్నాయని తెలిపారు. లోలెవల్ కాజ్‌వే కూడా మట్టితో పూడిపోయినట్లు గుర్తించారు. బఫర్ జోన్ పరిధిలో కాంక్రీట్ నిర్మాణాలు చేయకూడదని పేర్కొన్నారు.

అధికారులు బఫర్ జోన్ హద్దు గుర్తించాలి... అక్కడ బోర్డులు ఏర్పాటు చేయాలి... నది ప్రవాహ మట్టం గుర్తించి బోర్డు ఏర్పాటు చేయాలి అని స్పష్టం చేశారు.

**కానీ ఏం జరుగుతోంది...**

నిర్మాణ స్థలం నదిలోనే ఉన్నట్లు కనిపిస్తోంది. మూసీ నది వెడల్పు వివిధ ప్రాంతాల్లో ఒక్కో రకంగా ఉంటుంది. కనీసం 50 మీటర్ల నుంచి 100, 200 మీటర్ల వరకు ఉంది. నిర్దేశిత ప్రాంతంలో ఎంత ఉందనేది అధికారులు స్పష్టత ఇవ్వలేదు. కానీ పట్టాభూమి 9ఎకరాల 19 గుంటలకు రేఖా చిత్రం ఇచ్చారు. ఇది నదిలోకి చొచ్చుకు వచ్చింది. అక్కడి నుంచి 50 మీటర్ల దూరం బఫర్ జోన్, 9 మీటర్లు సెట్‌బ్యాక్ వదలాలని సూచించారు.

బఫర్‌జోన్ వద్ద కాంక్రీట్ గోడ తొలగించిన సంస్థ ఫెన్సింగ్ వేసింది. నిర్మాణ సామగ్రి నదిలోనే ఉంది. వెనుక వైపు మూసీ చాలా వరకు పూడిపోయింది. కాంక్రీట్ మిక్సింగ్ ప్లాంటు, కాంటా అలాగే ఉన్నాయి. ఎక్కడా రెవెన్యూ, జలవనరుల శాఖల హెచ్చరిక బోర్డులు లేవు.

పూడిపోయిన లోలెవల్ కాజ్‌వేలో మట్టిని తొలగించాలని సూచించినా జరగలేదు.

బఫర్ జోన్ 50 మీటర్లనే భవన నిర్మాణ అనుమతుల్లో ఖాళీ స్థలంగా చూపించినట్లు చెబుతున్నారు.

# ఇంత మోసమా!

-మొదటిపేజీ తరువాయి

గ్రామాల్లో రెండో విడత జాబితాను అధికారులు తయారు చేస్తున్నారు.

**అనర్హులే ఎక్కువ శాతం**

రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోంది. అన్ని జిల్లాల్లోనూ పథకానికి సంబంధించి నిర్మాణ పనులు చురుగ్గా సాగుతుండగా, అలాగే అంతే నత్తనడకన సాగుతున్నాయి. ముఖ్యంగా మెదక్? జిల్లావ్యాప్తంగా ప్రజాపాలన గ్రామసభల్లో 3,11,964 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో 1,20,405 మందిని అధికారులు అనర్హులుగా గుర్తించారు. వీరి శాతమే 39 శాతంగా ఉంది. ఆ అనర్హులంతా దారిద్ర్యరేఖకు ఎగువన ఉన్నవారేనని అధికారులు నిర్ధారించారు. మిగిలిన 1,91,559 మందిని అర్హులుగా సర్వేలో తేల్చారు. అలాగే గృహ నిర్మాణశాఖ ఎల్?-1,ఎల్?-2, ఎల్?-3 పేర్లతో జాబితాలను సైతం తయారు చేసింది. మూడు భాగాలుగా విభజన : ఇందిరమ్మ ఇళ్ల కోసం అర్జీలు అందజేసిన వారిని మూడు భాగాలుగా విభజించారు. ఎల్?-1లో 1,05,246 మంది, ఎల్?-2లో 86,313, ఎల్?-3లో 1,20,405 మంది దరఖాస్తుదారులు ఉన్నారు. ఎల్?-1 జాబితాలో సొంత స్థలం ఉంటూ ఇళ్లులేని వారు, పూరిళ్లు, రేకుల ఇళ్లు నిర్మించుకున్న వారి పేర్లు చేర్చారు. ఎల్?-2 జాబితాలో ఇళ్లు లేని వారి పేర్లు ఉన్నాయి. ఎల్-3 జాబితాలో ప్రభుత్వ ఉద్యోగులు, సొంత స్థలంలో పక్కా ఇళ్లు, కార్లున్నవారు, దారిద్ర్యరేఖ(బీపీఎల్)కు ఎగువన ఉన్నవారు, ఆదాయ పన్ను చెల్లిస్తున్న వారికి చోటు కల్పించారు.

ప్రస్తుత పరిస్థితులు ఎలా ఉన్నాయి : జిల్లాలో తొలి విడతలో 3939 ఇళ్లు మంజూరు కాగా, వీటిలో 1275 ఇళ్లకు అనుమతులు లభించాయి. వాటిలో మార్కింగ్? చేసినవి 374 ఇళ్లు కాగా, 114 ఇళ్లు పునాది స్థాయిలోనే ఉన్నాయి. పునాది వరకు నిర్మించిన వారికి రూ.లక్ష చొప్పున బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు.

రెండో విడతకు కసరత్తు : ఈ రెండో విడతలో ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున జిల్లాకు 20,546 ఇళ్లు కేటాయించారు. లబ్ధిదారుల జాబితాను ఈనెల 2న అధికారులు గ్రామ పంచాయతీలు,మున్సిపల్? కార్యాలయాల్లో నోటీసు బోర్డుపై అతికించారు.

**ఆ జిల్లాల్లో ఇందిరమ్మ ఇళ్లకు అందని రుణాలు**

పేదోడి సొంతింటి కలను నెరవేర్చడానికి ప్రభుత్వం



ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తోంది. మొదట మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి పైలట్? ప్రాజెక్టుగా ఇళ్లను కేటాయించారు. భూ వివాదాలు, ప్రజల దగ్గర నిర్మాణాలకు డబ్బులు లేకపోవడంతో ఎంపిక చేసిన చోట సైతం పనులు ప్రారంభం కాని పరిస్థితి ఉంది. మహిళా సంఘాల నుంచి సైతం రుణాల విడుదల లేకపోవడంతో లబ్ధిదారులు ఉన్న ఇంటిని తీసివేసి, పనులు చేసే పరిస్థితి కనిపించడం లేదు

ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా మండలానికో గ్రామాన్ని ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకోసం ఎంపిక చేశారు. పనులు మాత్రం నత్తనడకన సాగుతున్నాయి. ఇందులో సైతం రెండు మండలాల్లో పనులు ప్రశ్నార్థకంగా మారాయి. ఆసిఫాబాద్? మండలం గోవింద్‌పూర్ పైలెట్ ప్రాజెక్టు కోసం ఎంపిక చేయగా దేవాదాయశాఖకు చెందిన స్థలాల్లో ఇళ్లు నిర్మిస్తున్నారనే కారణంతో పనులు సైతం నిలిచిపోయాయి.

సిర్పూర్(టి) మండలం మేడిపల్లి, లింబుగూడ, రావణపల్లిలో సైతం ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ఈ గ్రామాలు రిజర్వ్? అటవీ ప్రాంతం పరిధిలోకి వస్తాయని అటవీ అధికారులు చెబుతున్నారు. పట్టా భూములేనని రెవెన్యూ అధికారులు అంటున్నారు. ఇరు శాఖల అధికారులతో సర్వే చేయిస్తామని గతంలోనే ప్రకటించినా నేటికీ ఆ సమస్య మాత్రం తీరలేదు. మరో విషయం ఏంటంటే ఇక్కడ మంజూరైన 154 ఇళ్లకు సంబంధించి ముగ్గే పోయలేదు.

**సరిహద్దు వివాదాలు తేలితేనే :**

మొదటి విడతలో మంజూరైన ఇళ్ల పనులు మొదలు పెట్టడానికి లబ్ధిదారుల వద్ద డబ్బులు లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది.

జిల్లాలో రిజర్వ్? అటవీ ప్రాంతంలో 125 పైగా గ్రామాలు ఉన్నాయి.

ఇక్కడ పరిస్థితిపై ఎలా అని అధికారులు సైతం తలలు పట్టుకుంటున్నారు.

రెవెన్యూ- అటవీ సరిహద్దు వివాదాలు తేలితేనే ఇక్కడ ఇళ్ల నిర్మాణం అనేది జరుగుతాయి.

మహిళా సంఘాల నుంచి రూ.లక్ష ఆర్థిక సహాయం చేస్తామని అధికారులు ప్రకటించారు.

ఎక్కడా కార్యరూపం దాల్చడం లేదన్నారు. ఈ నేపథ్యంలో మారుమూల గ్రామాల్లో ప్రజలు గుత్తేదారుకు పనులను అప్పగించాలనే యోచనలో ఉన్నట్లు సమాచారం.

రెండో విడతలో ఏడు వేల ఇళ్లు : నియోజకవర్గానికి 3500 చొప్పున జిల్లాలో రెండో విడతలో 7వేల ఇళ్లు మంజూరు అయ్యాయి. లబ్ధిదారుల జాబితాతో అధికారులు ఆయా మండలాలు, గ్రామాల్లో వివరాలు సరి చూస్తున్నారు. ఇందులోనూ ఇందిరమ్మ కమిటీలో చెప్పిన వ్యక్తులకే ప్రాధాన్యం ఇస్తున్నారు. అసలైన లబ్ధిదారులకు నిరాశ ఎదురవుతుందని రెండు రోజుల క్రితం పెంచికల్?పేట్? చేద్వాయి గ్రామస్థులు అధికారులను సర్వే చేయకుండా అడ్డుకున్నారు.

## సిటిజన్ కానిస్టేబుల్స్...

**హైదరాబాద్ :** రాంగ్‌రూట్‌లో వెళ్తే ట్రాఫిక్ పోలీస్ ఫోటో కొట్టి ఫైన్ వేయడం మనకు తెలిసిన విషయమే. అయితే ఎక్కడైనా ట్రాఫిక్ పోలీస్ లేదని తెలిస్తే మాత్రం వాహనదారులు మొత్తం ఇష్టం వచ్చినట్లు వెళ్తూ ఉంటారు. రాంగ్ రూట్‌లో వెళ్లి ప్రమాదాలకు కారణమైన వారిని మనం నిత్యం చూస్తూనే ఉంటాం. అందుకే ఇప్పుడు ట్రాఫిక్ పోలీసులు కొత్త రూల్ తీసుకువచ్చారు. రాంగ్ రూట్‌లో వెళ్తున్న వాహనదారులను ఎవరైనా ఫోటో తీసి పంపిస్తే.. అలాంటి వారికి జరిమానాలు వేసే నిర్ణయం తాజాగా అమల్లోకి వచ్చింది. హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ వాహనాలు పెరిగిపోతూనే ఉన్నాయి. అదే సమయంలో ట్రాఫిక్ కూడా నిత్యం పెరుగుతూనే ఉంది. ఇక ట్రాఫిక్ ఉల్లంఘించి వెళ్లే వాహనదారుల సంఖ్య కూడా అదే స్థాయిలో పెరుగుతోంది. దీంతో ఎక్కడికక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి. మరోవైపు.. అందులో రాంగ్ రూట్ కారణంగా జరిగే ప్రమాదాలు, మరణాల సంఖ్య ఎక్కువగా ఉండటం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. ఈ నేపథ్యంలోనే సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు.. రాంగ్ రూట్‌లో వెళ్లే వాహనదారుల భరతం పట్టేందుకు సిద్ధం అయ్యారు. ఎవరైనా రాంగ్ రూట్‌లో వెళ్తే వారికి జేబులు చిల్లులు పడేలా ఫైన్లు వేస్తున్నారు. అయితే ఇదంతా ట్రాఫిక్ పోలీసులు ఉండే జంక్షన్ల మాత్రమే ఇప్పటివరకు ఉండేది. కానీ ఇక నుంచి సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఇలాంటి రాంగ్ రూట్ డ్రైవింగ్ లేకుండా చేసేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు.ఇందులో భాగంగానే ట్రాఫిక్ పోలీస్ లేని ప్రాంతాల్లో రాంగ్‌రూట్‌లో వెళ్లే వాహనదారుల ఫోటోలు తీసే అధికారాన్ని సాధారణ ప్రజలకు, వాహనదారులకు కల్పించారు.

## మావోయిస్టులతో మాటల్లేవు... మాట్లాడుకోవడాల్లేవ్

-మొదటిపేజీ తరువాయి

చర్చలు ఉండవ్. మావోయిస్టులను నిషేధించిందే కాంగ్రెస్. బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ సహా ఎంతో మంది నాయకులను మందుపాతరలు పెట్టి చంపినోళ్లు నక్సల్స్. అమాయక గిరిజనులను ఇన్ ఫార్మర్ల నెపంతో అన్యాయంగా కాల్చి చంపి ఎన్నో కుటుంబాలకు మానసిక క్షోభ మిగిల్చినోళ్లు మావోయిస్టులు. తుపాకీ వీడనంత వరకు మావోయిస్టులతో చర్చల ఊసే ఉండదు కేంద్ర కులగణన నిర్ణయం చారిత్రాత్మకం. ఇది కాంగ్రెస్ విజయమని చెప్పడం విడ్డూరం. కాంగ్రెస్ కులగణన సర్వేకు, మోదీ కులగణను పొంతనే ఉండదు. కాంగ్రెస్ కులగణనతో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది. బీసీల జనాభాను తగ్గించి చూపారు. కాంగ్రెస్ మాయమాటలను జనం నమ్మడం లేదు. ఆరు గ్యారంటీల అమలులో వైఫల్యాన్ని పక్కదోవ పట్టించేందుకే కాంగ్రెస్ డ్రామాలాడుతోంది. పాస్ పోర్టు లేని విదేశీయులను గుర్తించి పంపిస్తున్నాం. రోహింగ్యాలపై కాంగ్రెస్ వైఖరి ఏమిటో చెప్పాలి. శాంతి భద్రతల సమస్యను రాజకీయం చేయడం సరికాదు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చినా చర్యలెందుకు తీసుకోవడం లేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే. ఆ రెండు పార్టీలు సిగ్గు లేకుండా మావోయిస్టులతో చర్చలు జరపాలని పోటీలు పడుతున్నారు' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## దక్షిణ తెలంగాణకు గత ప్రభుత్వం అన్యాయం చేసింది

-మొదటిపేజీ తరువాయి

పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమ ప్రాజెక్టులను పట్టించుకోలేదని మండిపడ్డారు. తమ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.23వేల కోట్లు కేటాయించినట్లు మంత్రి ఉత్తమ్ తెలిపారు.

## అందాల తారలు రామప్పకు రాబోతున్నారు

-మొదటిపేజీ తరువాయి

బస్టాండ్ నిర్మాణానికి మంత్రులు భూమి పూజ చేశారు. అంతకుముందు గట్టమ్మ ఆలయంలో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ పూజలు చేశారు.

**తెలంగాణ దేశానికే రోల్ మోడల్: మంత్రి పొన్నం ప్రభాకర్**

తెలంగాణ దేశానికే రోల్ మోడల్ అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తాము చేసింది కులగణనే అని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు చేయడం తగదని అన్నారు. తాము చేసిన కులగణనను చూసి ఓర్వలేక కిషన్ రెడ్డి మాట్లాడుతున్నారని విమర్శించారు. గ్రామగ్రామాన రవాణా సౌకర్యం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆరు నెలల్లో ములుగు బస్టాండ్ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

**తమ ప్రభుత్వంలో కొత్తగూడెం అన్నిరంగాల్లో అభివృద్ధి: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

భద్రాద్రి కొత్తగూడెం: తమ ప్రభుత్వంలో కొత్తగూడెం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇవాళ(ఆదివారం) కొత్తగూడెంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు, ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ , నేషనల్ హైవేల అనుసంధానం, రైల్వే కనెక్టివిటీ సహా అన్ని శాశ్వత అభివృద్ధి పనులతో కొత్తగూడెంకు మహర్దశ వస్తుందని చెప్పారు. ఆదర్శ రాజకీయ విలువలతో దివంగత మాజీ ఎమ్మెల్యే చేకూరి కాశయ్య జీవించారని కొనియాడారు. నేటి తరానికి రాజకీయ సేవ కుటుంబ వ్యవస్థ ఎలా ఉండాలో నేర్పారని అన్నారు. కొత్తగూడెం చరిత్రలో నిలిచేలా చేకూరి కాశయ్య కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం గర్వకారణంగా ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

## కేబినెట్ రేసులో విజయశాంతి

**హైదరాబాద్ :** తెలంగాణ క్యాబినేట్ విస్తరణ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ కోల్డ్ స్టోరేజీలో పెట్టినా..నేతల ప్రయత్నాలు మాత్రం ఆగడం లేదు. ఎవరికి వారు ఆ అమాత్య పదవి కోసం రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా చట్టసభల్లో అడుగు పెట్టిన నేతలు సైతం మంత్రి పదవి కోసం తెగ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పుడు తెంగాణ కాంగ్రెస్ లో చర్చంతా తాజా ఎమ్మెల్సీ విజయశాంతి గురించే జరుగుతోంది. నెల రోజుల క్రితం పెద్దల సభ శాసనమండలిలో అడుగు పెట్టిన ఆమె..మంత్రి పదవిపై కన్నేశారన్న టాక్ విన్పిస్తోంది. ఎలాగైనా క్యాబినేట్లో స్థానం దక్కించుకోవాలని గట్టి పట్టుదలతో ఉన్నారట.తెలంగాణ కేబినెట్ లో ప్రస్తుతం సామాజిక సమీకరణాలు కొలిక్కి రాకపోవడంతో విస్తరణ అంశం వాయిదా పడింది. క్యాబినేట్ కూర్పులో ఖచ్చితంగా సామాజిక సమతుల్యం పాటించాలని పార్టీ హైకమాండ్ భావిస్తోంది. ఇదే అవకాశాన్ని అదునుగా భావిస్తున్న విజయశాంతి..అదే అస్త్రాన్ని సంధిస్తున్నారు. తెలంగాణలో బీసీలలో బలమైన సామాజికవర్గమైన ముదిరాజ్ వర్గానికి క్యాబినేట్ ఛాన్స్ ఇవ్వాలని గట్టి పట్టుదలతో ఉన్నారు.భాగంగా అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్ ఒక్కరు మాత్రమే ఆ సామాజికవర్గానికి చెందిన వారు ఉన్నారు. క్యాబినేట్ విస్తరణ జరిగితే ఆయనకే పక్కా ఛాన్స్ అని అంతా భావించారు. కానీ ఇప్పుడు ఆల్ ఆఫ్ సడెన్గా రేసులోకి విజయశాంతి వచ్చారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ ఈక్వేషన్స్ తో పెద్దల సభలోకి విజయశాంతి అడుగు పెట్టారు. ఎమ్మెల్సీ అయినప్పటి నుంచి ఆమె క్యాబినేట్ లో చోటు కోసం కసరత్తు చేస్తున్నారు. అయితే అందుకోసం సామాజిక సమీకరణాల్లో భాగంగా విజయశాంతి కూడా ఇప్పుడు ముదిరాజ్ కోటాను ప్రస్తావిస్తోంది.చాలా కాలంగా రాజకీయాల్లో ఉంటున్నా.. ఇప్పటి వరకు ఏనాడు కూడా కులం అంశాన్ని ప్రస్తావించ లేదు. గతంలో మెదక్ నుంచి ఎంపీగా పోటీ చేసినప్పుడు కులం కాలమ్ లో ఏ కులం పేరును ప్రస్తావించలేదు. ఆ తర్వాత ఎప్పుడూ కూడా ఆమె ఏ సామాజికవర్గం అనేది స్పష్టత ఇవ్వలేదు. కానీ ఇప్పుడు ఆల్ ఆఫ్ సడెన్గా ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా విజయశాంతి బీసీ వర్గంగా చెప్పుకున్నారు. ఇందులో ముదిరాజ్ సామాజికవర్గంలో అంతర్భాగంగా ఉన్న ఓ వర్గం తనదంటూ..ఆ కోటాలో తనకు మంత్రివర్గంలో అవకాశం ఇవ్వాలని ఆమె కోరుతున్నారట.మొత్తం మీద తెలంగాణ రాజకీయాల్లో చాలా కాలంగా స్తబ్ధుగా ఉన్న విజయశాంతి ఒక్కసారిగా ఎమ్మెల్సీ పదవితో యాక్టివ్ పాలిటిక్స్ లోకి వచ్చారు. ఇప్పుడు ఏకంగా ముదిరాజ్ కోటాలో మంత్రిపదవి కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే విజయశాంతి చేస్తున్న ప్రయత్నాలు ఏమేరకు ఫలిస్తాయనేది వేచి చూడాలి. ఆమె కోరుతున్నట్లు మంత్రివర్గంలో ఛాన్స్ ఇస్తారా లేదా అన్నది రానున్న రోజుల్లో తేలిపోనుంది.

## హామీలు సరే.. ఆచరణ ఎప్పుడు


**హైదరాబాద్ :** తెలంగాణలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉచితాల మీద ఉచితాలు ప్రకటించారు. ఏకంగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సోనియాగాంధీ లాంటి వారిని పిలిపించి డిక్లరేషన్లు ప్రకటించారు. కానీ వాటి అమలులో మాత్రం మీన మేషాలు లెక్కిస్తున్నారు. వాస్తవానికి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెలంగాణ ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో రేవంత్ రెడ్డికి తెలుసు. ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం వల్లే నాటి కెసిఆర్ ప్రభుత్వం విచ్చలవిడిగా మద్యం షాపులు ఏర్పాటు చేసింది. గడువు ముగియకముందే ముందుగానే వైన్ షాపుల ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానించింది. తద్వారా అప్పటి ఎన్నికల్లో నెగ్గడానికి ప్రణాళికలు రూపొందించింది. కానీ ఆ ఎన్నికల్లో ప్రజలు వేరే విధంగా తీర్పు ఇవ్వడంతో భారత రాష్ట్ర సమితికి తల బొప్పి కట్టింది. ఇక నాటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలు ఇచ్చింది. వాటిల్లో కొన్ని మాత్రమే అమలులో పెట్టింది. అమలు ఉన్న పథకాలు కూడా అంతంతమాత్రంగానే ప్రజలకు చేరువవుతున్నాయి. ఇక ఇదే విషయాన్ని ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి ప్రస్తావిస్తే.. కాంగ్రెస్ పార్టీ ఎదురుదాడికి దిగుతోంది. ఇది ఊహించిన పరిణామమే అయినప్పటికీ.. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు సరికొత్త పల్లవి అందుకుంది.ఇటీవల జరిగిన ప్రతి సమావేశంలోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెబుతున్నారు.

# సంపాదకీయం

## చివరకు కులగణన వైపే మొగ్గు

కులగణన ప్రతిపాదనపై గత కొన్నేళ్లుగా కారాలూ మిరియాలూ నూరుతూ వచ్చిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఎట్టకేలకు తన వైఖరి మార్చుకుంది. వచ్చే జనగణనతోపాటే కులగణన కూడా చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ బుధవారం నిర్ణయించటం దేశ చరిత్రలో ఒక కీలకమైన మలుపు. అయితే ఇప్పటికే అయిదేళ్లుగా వాయిదా పడుతూవస్తున్న జనగణన ఎప్పుడు ప్రారంభిస్తారన్న అంశంలో స్పష్టత లేదు. స్వాతంత్ర్యానంతరం అణగారిన కులాలు సైతం విద్యావకాశాలను అందుకోవటం, ఉన్నతోద్యోగాలు సాధించటం వంటి పరిణామాల కారణంగా ఆ వర్గాల్లో చైతన్యం పెరిగింది. జనాభా దామాషా ప్రాతిపదికన అవకాశాలు దక్కటం లేదన్న అసంతృప్తి ఎక్కువైంది. అందుకే కులగణన జరపాలన్న డిమాండ్ ముందుకొచ్చింది. దేశంలో దీన్ని మొట్టమొదట స్వాగతించిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. 2021లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం కులగణన జరపాలని కేంద్రాన్ని కోరుతూ అసెంబ్లీలో తీర్మానంచేసి పంపింది. 2024 జనవరిలో గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా వేగవంతంగా, శాస్త్రీయంగా కులగణన నిర్వహించారు. బిహార్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలు సైతం కులగణన చేశాయి. అయితే బీజేపీ మొదటినుంచీ ఈ డిమాండును వ్యతిరేకించింది. 2021 జులై 20 నాడు పార్లమెంటులో సభ్యులు అడిగిన ప్రశ్నకు జవాబిచ్చిన ఆనాటి కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ 'జనగణనలో ఎప్పటిలా ఎస్సీ, ఎస్టీ వర్గాల జనాభా లెక్కల సేకరణ మినహా ఇతర కులాల లెక్కింపు జరపరాదన్నది కేంద్రప్రభుత్వ విధానపరమైన నిర్ణయం' అని ప్రకటించారు. బయట ఎక్కడా నేరుగా కులగణనను వ్యతిరేకిస్తూ బీజేపీ నేతలు ప్రకటనలు చేయకపోయినా, సమాజాన్ని విచ్ఛిన్నం చేయటానికి కాంగ్రెస్ కులాన్ని ఉపయోగించుకుంటున్నదని విమర్శించేవారు. మొన్నటికి మొన్న పహల్‌గామ్‌లో ఉగ్రవాదులు నావికాదళ లెఫ్టినెంట్ వినయ్ నర్వాల్‌ను మతం ఏమిటో కనుక్కొని కాల్చిచంపటాన్ని ప్రస్తావించి 'వారడిగింది మతం... కులంకాదు' అని ఛత్తీస్‌గఢ్ బీజేపీ ట్వీట్ చేసింది. అయితే కులగణన చేయటమే సరైందని ఆరెస్సెస్ భావిస్తున్నదని రెండు నెలల క్రితం ఒక ఆంగ్లపత్రిక వెల్లడించినప్పటినుంచీ దీనిపై కేంద్రం సానుకూల నిర్ణయం తీసుకోవచ్చున్న అంచనాలు మొదలయ్యాయి. జనాభా లెక్కలతోపాటు కులగణన కూడా జరిగితే దేశంలో దాదాపు వందేళ్ల తర్వాత ఆ ప్రక్రియ మళ్లీ అమల్లోకొచ్చినట్టవుతుంది. ఆఖరుసారి వలస పాలకుల హయాంలో 1931లో కులాలవారీ జనాభా లెక్కేశారు. అప్పట్లో 4,147 కులాలున్నట్టు తేల్చారు. 1901లో ఈ సంఖ్య 1,646. తర్వాత 1941లో కూడా కొంతవరకూ జనాభా లెక్కల్లో కులాన్ని గణించారుగానీ రెండో ప్రపంచయుద్ధ కారణంగా మధ్యలోనే ఆగిపోయింది. స్వాతంత్ర్యానంతరం ఎస్సీ, ఎస్టీల వివరాలు మాత్రమే సేకరిస్తున్నారు. పీపుల్ ఆఫ్ ఇండియా ప్రాజెక్టు 1992లో జరిపిన ఒక సర్వే ప్రకారం దేశంలో 4,635 కులాలున్నాయి. 2010లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ కులగణన నిర్వహిస్తామని వాగ్దానం చేశారు. అనంతరం సాంఘికార్థిక సర్వేకింద 2011%-%12 మధ్య ఆ లెక్కలు తీశారు. కానీ ఆ డేటాను బయటపెట్టలేదు. ఇటీవల జనగణనపై కాంగ్రెస్ పట్టుబట్టడం మొదలైంది. మతంపై ప్రధానంగా కేంద్రీకరించే బీజేపీ ఇందుకు ససేమిరా సమ్మతించబోదని, అందువల్ల ఎన్నికల్లో కులగణన తనకు ప్రధాన ఆయుధంగా మారుతుందని ఆ పార్టీ భావించింది. కానీ బీజేపీ హఠాత్తుగా మనసు మార్చుకోవటంతో కాంగ్రెస్‌కు చెప్పుకోదగ్గ నినాదం లేకుండా పోయింది. అణగారిన కులాలు అడిగాయని కాదు... కులం ఒక వాస్తవం అయినప్పుడూ, సమాజంపై దాని ప్రభావం అమితంగా వున్నప్పుడూ ఎవరి సంఖ్య ఎంతో తేల్చటం ప్రభుత్వాల బాధ్యత. ఇన్నాళ్లూ దాన్ని విస్మరించారు. ఇందువల్ల రెండు రకాల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. సంక్షేమ ఫలాలు లక్షిత వర్గాలకు సరిగా చేరటం లేదు. ఇప్పటికీ విద్యాగంధం అంటని, ప్రభుత్వ పథకాల సంగతే తెలియని కులాలవారు గణనీయంగావున్నారు. ఫలితంగా బడ్జెట్‌లలో గర్వంగా ప్రకటించుకునే పథకాలు ఆచరణలో నిరుపయోగం అవుతున్నాయి. ఇక ఇంద్ర సాహ్ని కేసులో రిజర్వేషన్లు 50 శాతం మించరాదన్న సుప్రీంకోర్టు నిర్ణయం కోటా పెంపు ప్రయత్నాలకు అవరోధమవుతోంది. సమస్య వుందని ప్రభుత్వాలకు తెలిసినా, కొత్తగా తెరపైకొస్తున్న కులాలకు న్యాయం చేద్దామనుకున్నా అసాధ్యమవుతున్నది. అన్ని రంగాల్లోనూ ఆధిపత్య కులాల హవా కొనసాగుతోంది. సమయానుకూల నిర్ణయాలు తీసుకోవటంలో, గాలివాలుకు అనుగుణంగా దూసుకెళ్లటంలో బీజేపీ దరిదాపుల్లోకొచ్చే రాజకీయపక్షం మరొకటి లేదు. వాస్తవానికి గత లోక్‌సభ ఎన్నికల ముందూ... మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల సందర్భాల్లో కులగణనపై కేంద్రం నిర్ణయం ప్రకటిస్తుందని అందరూ భావించారు. అలాచేస్తే కాంగ్రెస్ డిమాండుకు తలొగ్గినట్టయ్యేది. పహల్‌గామ్ మారణకాండపై దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు మిన్నంటుతున్నవేళ కులగణన నిర్ణయం తీసుకోవటంతో అది తన ఘనతేనని కాంగ్రెస్ చెప్పుకునే పరిస్థితి లేకుండాపోయింది. పైగా కేంద్రంలో ఎక్కువకాలం అధికారంలోవున్నా కులగణన జోలికి పోకపోవటం... 2011%-%12లో ఆ పని చేసినా దాన్ని సామాజికార్థిక సర్వేగా చెప్పటం ఆ పార్టీకి పెద్ద మైనస్. బిహార్ ఎన్నికలు సమీపిస్తున్నవేళ తీసుకున్నా తాజా నిర్ణయం నిస్సందేహంగా బీజేపీకి ఉపకరిస్తుంది. అయితే దీని వెంబడి రాగల ఇతరేతర డిమాండ్లతో ఆ పార్టీ ఎలా వ్యవహరిస్తుందన్నది చూడాలి.

# పచ్చని పల్లెల్లో రాజకీయాల చిచ్చు



పల్లెటూరు అంటేనే ప్రకృతి సోయగాలు, అందమైన జీవితం, ఆనందాయక జీవనం, పరస్పర సహకారం, స్నేహబంధాలకు నిలయం. గడిచిన తరాల పల్లె ప్రజలు భేదాభిప్రాయాల కంటే బంధాలు, బంధుత్వాలకు ఎక్కువ విలువిచ్చేవారు. కానీ, రాను రాను కొన్ని పల్లెల్లో రాజకీయ పార్టీల జోక్యం ఎక్కువైంది. కొందరు నేతలు తమ స్వార్థం కోసం పల్లె ప్రజలను కులాలుగా, వర్గాలుగా విడగొడుతున్నారు. వారిలో వారికే చిచ్చుపెట్టి పగలు, ప్రతీకారాలతో కొట్టుకుచచ్చేలా చేస్తున్నారు. తద్వారా గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడేలా చేస్తున్నారు. పల్లె గడ్డపై రాజకీయ చిచ్చు నెమ్మదిగా వ్యాపించి, ఐక్యతను చీల్చే విషంలా మారి కల్మషమెరుగని మనుషుల మధ్య విద్వేషాన్ని పెంచుతున్నది. ప్రతి ఎన్నికతో పాటే పల్లెల్లో విభేదాలు, పగలు, ప్రతీకారాలు పెరుగుతున్నాయి. వర్గాలుగా విడిపోయిన ప్రజలు చిన్నచిన్న విషయాలపైనా గొడవ పడుతున్నారు. చివరికి ప్రాణాలు తీయటానికి కూడా వెనకాడని పరిస్థితికి వచ్చారు. ఒకే ఊరిలో రెండు వర్గాలు, రెండు ధ్వజాలు. ఒకే ఉత్సవానికి వేర్వేరు వేదికలు ఉండటం.. మిత్రులుగా ఉన్నవారు శత్రువులుగా, శత్రువులుగా ఉన్నవారు మిత్రులుగా మారడం చూస్తున్నాం. కొన్నిసార్లు బంధువులను కూడా బద్ధ శత్రువులుగా మారుస్తున్నాయి పల్లె రాజకీయాలు. చాలా చోట్ల గ్రామ పంచాయతీ సమావేశాలు అభివృద్ధి చర్చల కోసం కాకుండా పరస్పర ఆరోపణలకు అడ్డాగా మారుతున్నాయి. పంచాయతీ కార్యాలయం ఎదుట జరిగే సమావేశాల్లో అభివృద్ధి ప్రణాళికల గురించి కంటే పార్టీల గొడవలు, కార్యకర్తల కొట్లాటలు, ఎవరు ఏ పార్టీకి చెందినవారనే విషయాలే ప్రధానాంశాలు అవుతున్నాయి. పల్లెలో పార్టీకో పెద్ద రాజకీయ నాయకుడు, అతని కింద చిన్న నాయకులు.. వారి పంతమే నెగ్గాలనే ఆలోచనలు.. వెరసి గ్రామాభివృద్ధి కుంటుపడి రాజకీయ కక్షలు పెరుగుతున్నాయి. ఈ వర్గ విభేదాల కారణంగా గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం అందించే నిధులు, సంక్షేమ పథకాలు ప్రజలందరికీ, ముఖ్యంగా అర్హులైన వారికి చేరడం లేదు. నిత్యావసర సదుపాయాలు, ఉపాధి అవకాశాలు కొందరికే పరిమితమవుతున్నాయి. పథకాలు అర్హులైన, అవసరమైన వారి దరి చేరకుండా ఈ వర్గ రాజకీయాలు అడ్డుకుంటున్నాయి. చాలామంది వృద్ధులు, మహిళలు, పేదలు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారు. ఒకప్పుడు గ్రామాభివృద్ధి కోసం కలలు కన్న యువత రాజకీయ అసహనంతో అట్టుడుకుతున్నారు. వారి హృదయాల్లో నూతన ఆశలు మొలకెత్తాల్సిన సమయంలో నిరాశ, నిస్పృహలు అలుముకుంటున్నాయి. ఊరంతా కలిసికట్టుగా ఎదగాలనే కలలు.. 'మా వర్గమే గెలవాలనే కుటిల కాంక్షలో కనుమరుగైపోతున్నాయి. ఒక పార్టీ గెలిచి మరో పార్టీ ఓడినప్పుడు గ్రామం గెలవదు. గ్రామం గెలవడం అంటే ప్రతి ఇంట్లో వెలుగు నిండటం.. ప్రతి కుటుంబంలో సంపద పెరగడం.. గ్రామంలో పిల్లలకు మెరుగైన విద్య, వైద్య సేవలు అందడం.. వృద్ధులకు గౌరవం లభించడం.. ప్రభుత్వ పథకాలు బలహీనవర్గాలకు అందడం. ఒక్కమాటలో చెప్పాలంటే గెలుపంటే సామూహిక అభివృద్ధి. రాజకీయాలు చేయడం, పార్టీలకు మద్దతుగా నిలవడం తప్పు కాదు. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ఎన్నికల ద్వారానే తన భవిష్యత్తును నిర్ణయించే నాయకున్ని ఎన్నుకునే హక్కు ఓటరుకు ఉంది. కానీ, అది గ్రామస్థాయిలో వ్యక్తిగత పగ, ప్రతీకారాలకు సాధనంగా మారడం మాత్రం సరైనది కాదు. అందుకే పల్లె ప్రజలు విచక్షణతో మెలగాలి. పెద్ద పెద్ద నాయకులంతా బాగానే ఉంటారు. కానీ, గ్రామాల్లో సామాన్య కార్యకర్తలు మాత్రం కక్షలతో జీవిస్తుంటారు. ఇలా పగప్రతీకారాలు పెంచుకుంటూపోతే మనుషులు మాత్రమే కాదు, పల్లె కూడా నాశనమవుతుంది. వర్గ, కుల బలహీనతల్ని వదిలి, గ్రామాన్ని బతికించుకోవాలి. అభివృద్ధి పథంలో నడిపించుకోవాలి. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాక, గ్రామ సమష్టి శ్రేయస్సు కోసం రాజకీయాలు చేయాలి. తాత్కాలికమైన వాటి కోసం బంధాలను, స్నేహాలను దూరం చేసుకోవడం సరికాదు. రాజకీయం ఎప్పుడూ అభివృద్ధి కోసం ఉండాలి. అంతేతప్ప వినాశనానికి కాదు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే ఆస్కారం ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా ఈ రాజకీయ కక్షలను పక్కనపెట్టి.. పల్లెలో సౌభ్రాతృత్వాన్ని, సహకారాన్ని తిరిగి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన పల్లెను మళ్లీ పచ్చగా, సస్యశ్యామలంగా మార్చాలి. అభివృద్ధి మార్గంలో అందరూ కలిసికట్టుగా సాగడమే ప్రజాస్వామ్యానికి నిజమైన విజయం.

# ఐక్యత వర్తమాన అవసరం



ప్రపంచమంతా ఒక రకమైన అనిశ్చితిలో రోజులు వెళ్లదీస్తున్న వర్తమానంలో మరో మారణకాండకు పథకం పన్ని, అమలుచేసి కశ్మీర్ సమస్యను మళ్లీ తెరపైకి తేవాలనుకున్న పాకిస్తాన్‌కు మన దేశం నుంచి గట్టి హెచ్చరికే వెళ్లింది. సింధూ నదీజలాల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపేయటంతో సహా తీసుకున్న చర్యలు సహజంగానే పాకిస్తాన్‌ను ఇరకాటంలో పడేశాయి. అటారీ సరిహద్దు మూత, దౌత్యసంబంధాలకు పరిమితుల విధింపు, పాకిస్తాన్ పౌరులకు భారత్‌లో ప్రవేశం నిషేధం వంటి నిర్ణయాలు దీనికి అదనం. నిజానికి సింధూ నదీజలాల ఒప్పందం నిలిపివేతను పాకిస్తాన్ ఊహించలేదు. ఎందుకంటే ఇరు దేశాల మధ్యా యుద్ధం వచ్చిన సందర్భాల్లో... ముంబైపై ఉగ్రదాడి జరిగినప్పుడు లేదా పుల్వామాలో మన జవాన్లను ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్నప్పుడు కూడా మన దేశం ఆ ఒప్పందం నిలిపివేత గురించి మాట్లాడలేదు. సింధూ నదీజలాలపై పాకిస్తాన్ సాగురంగం 80 శాతం వరకూ ఆధారపడి వుంటుంది. పైగా ప్రపంచంలో తీవ్రమైన నీటికొరతను ఎదుర్కొనే దేశాల్లో పాకిస్తాన్ ఒకటి. సింధు, జీలమ్, చీనాబ్, రావి, బియాస్, సట్లెజ్ నదులకు సంబంధించిన సమస్త సమాచారమూ కూడా ఈ ఒప్పందంలో ఇమిడివున్న వేళ మన దేశ నిర్ణయం పాకిస్తాన్‌కు శరాఘాతమే అవుతుంది. భారత్ చర్యలకు ప్రతిగా పాకిస్తాన్ సైతం చర్యలు తీసుకున్నా అది పరువు కాపాడుకోవటానికి చేసే ప్రయత్నం మాత్రమే. ఎలా చూసినా పాకిస్తాన్ ఒక రకంగా ఒంటరి బతుకు బతుకుతోంది. అమెరికాకు అఫ్గాన్ పెను సమస్యగా కనబడినంత కాలమూ అది పాకిస్తాన్ సాయం తీసుకోక తప్పేది కాదు. అందుకోసం పాక్ తరఫున మాట్లాడటం, అది ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నదన్న ఆరోపణలొస్తున్నా అమాయ కత్వం నటించటం అప్పట్లో అమెరికాకు అలవాటు. ఉగ్రవాదులకు అండదండలందిస్తున్నట్టు ఆధారాలున్నా ఏనాడూ పాక్‌కు ఆర్థిక సాయం ఆగకుండా చూసిన ఘనత అమెరికాది. 2021లో అఫ్గాన్ నుంచి బతుకుజీవుడా అనుకుంటూ నిష్క్రమించాక అమెరికాకు పాకిస్తాన్‌పై మునుపటి ప్రేమ, వాత్సల్యాలు తగ్గుముఖం పట్టాయి. పర్యవసానంగా అప్పు దొరక్క పాక్ ఇబ్బంది పడుతోంది. గల్ఫ్ దేశాలు కూడా గతంలో మాదిరి కాసుల వర్షం కురిపించటం లేదు. చైనా సరేసరి. అదెంతో ఆర్భాటంగా తీసుకొచ్చిన బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్ (బీఆర్ఐ) పాకిస్తాన్‌లో నత్తనడ కన సాగటం, నిర్మాణ పనులకు ఎదురవుతున్న ఆటంకాలు చైనాకు ఆగ్రహం కలిగిస్తున్నాయి. గత కొన్నే ళ్లుగా కశ్మీర్ విషయంలో పాక్‌ను సమర్థించటం మొదలెట్టిన తుర్కియే హఠాత్తుగా గత ఏడాది స్వరం మార్చింది. గల్ఫ్ దేశాలు సైతం పాకిస్తాన్ తీరు మారనంత కాలమూ తాము మద్దతు నీయటం కష్టమేనని భావిస్తున్నాయి. ఆర్థికంగా, రాజకీయంగా ఇలా ఏకాకిగా మారుతున్న సమ యంలో పహల్గామ్‌లో బరితెగించి ఉన్మాదులను ప్రోత్సహించటం వల్ల మరింతగా నష్టపోతానని పాకిస్తాన్ గ్రహించలేకపోయింది. అంతర్జాతీయంగా ఏర్పడిన ఉద్రిక్తతలు చివరకు యుద్ధానికి దారి తీయొచ్చని చాలామంది జోస్యం చెబుతుండగా నిజంగా ఆ పరిస్థితే వస్తే భౌగోళికంగా తమ అవసరాల కోసమైనా అమెరికా, చైనాలు తన కోసం అస్త్రులు చాస్తాయన్న అభిప్రాయం పాకిస్తాన్‌కు ఏదోమూల వున్నట్టు కనబడుతోంది. అందుకే పహల్గామ్ దుస్సాహసానికి పూనుకుంది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పహల్గామ్‌కు ప్రతీకారం ఉండి తీరుతుందని ప్రకటిస్తున్నారు. 2016లో ఉరిలో ఉగ్రవాదుల మారణకాండ తర్వాత, 2019లో పుల్వామాలో జవాన్లపై ఉగ్రదాడి అనంతరం మన దళాలు పాకిస్తాన్‌లోని ఉగ్రశిబిరాలపై సర్జికల్ దాడులను నిర్వహించాయి. అందు వల్ల వచ్చిన లాభనష్టాలేమిటన్న మాట అలావుంచి ఉగ్రదాడులు తగ్గివుండొచ్చుగానీ ఆగింది లేదు. పౌరుల్లో ఆత్మస్థైర్యం నింపటానికి ప్రతి చర్యలు అవసరమే. అవి కొనసాగవలసిందే. కానీ అక్కడితో అంతా అయిందనుకోవటంలోనే వుంది సమస్యంతా! ఒకప్పుడు కశ్మీర్‌లో అధికార గణాంకాల ప్రకారం 7,000 మంది ఉగ్రవాదులుండేవారు. కానీ వారి సంఖ్య ప్రస్తుతం 76 మాత్రమేనని గత నెలలో విడుదలైన గణాంకాలు చెబుతున్నాయి. అందులో 59 మంది బయటివారు కాగా, కేవలం 17 మంది మాత్రమే స్థానికులు. ఉగ్రదాడుల్లో మృతుల సంఖ్య కూడా గణనీయంగా తగ్గింది. కశ్మీర్‌ను గత 35 యేళ్లుగా ఉగ్రవాద భూతం పట్టిపీడిస్తోంది. తొలినాళ్లలో ఏడాదికి ఇంచుమించు వేయిమంది బలయ్యేవారు. 2001 సంవత్సరంలో ఉగ్రవాదులు ఏకంగా 4,011 మందిని పొట్టన బెట్టుకున్నారు. కానీ నిరుడు ఆ సంఖ్య 127. కొందరు ప్రతీకారేచ్ఛను ప్రదర్శిస్తున్నారు. కానీ ప్రభుత్వం ఒక చర్య తీసుకునే ముందు ఎన్నో బేరీజు వేసుకోవాల్సి వుంటుంది. అది యుద్ధంగా మారిన పక్షంలో... మనవైపు గట్టిగా నిలబడే వారెవరు, వ్యూహాత్మకంగా ఎదురయ్యే సమస్యలేమిటి, దళాల సంసిద్ధత, సాంకేతిక సామర్థ్యాల్లో మన స్థానం ఏమిటి అనేవి చూసుకోవాలి. ఇదే అదనుగా కొన్ని రాష్ట్రాల్లో కశ్మీరీ విద్యార్థులపై దాడులు, బెదిరింపులు మొదలయ్యాయి. మొన్నటికి మొన్న పహల్గామ్‌లో కశ్మీరీ పౌరులు ప్రాణాలకు తెగించి అనేకమందిని కాపాడిన వైనం ఇలాంటి వారికి తెలిసి వుండక పోవచ్చు. ఉగ్రవాద బెడద తగ్గటంలో స్థానికులు అందిస్తున్న సహకారమేమిటో వారికి అర్థంకాకపోయి వుండొచ్చు. మన పౌరుల్ని మనమే మతం పేరుతోనో, ప్రాంతం పేరుతోనో దూరం చేసుకుంటే ఉగ్రవాదుల అభిమతం నెరవేర్చినట్టే అవుతుంది. నిజానికి వారు కోరుకునేది ఈ విద్వేషాన్నే! ఒకపక్క ఉగ్రవాదం అంతానికి దేశమంతా ఒక్కటై నిలబడాలని ప్రధాని పిలుపునిస్తుంటే తద్భిన్నంగా ప్రవర్తించటం విజ్ఞత అనిపించుకోదు.

# సంగీత సామ్రాజ్య రారాజు త్యాగరాజు

అసంఖ్యాక కీర్తనలకు ప్రాణం పోసి, కర్ణాటక సంగీతంలోని నియమాలను సోదాహరణంగా నిరూపించి, కర్ణాటక సంగీతానికి మూల స్తంభమై, త్రైమూర్త్య వాగ్గేయకారులలో ఒకరై, నాదోపాసన ద్వారా, భగవంతుని తెలుసుకో వచ్చునని నిరూపించి, ఆరాధనీయులు అయినారు... త్యాగయ్య, త్యాగబ్రహ్మగా వినుతికెక్కిన వాగ్గేయ కారుడు కాకర్ల త్యాగరాజు, త్యాగయ్య కీర్తనలు, శ్రీరామునిపై ఆయనకుగల విశేష భక్తిని, వేదాలపై, ఉ పనిషత్తులపై ఆయనకున్న జ్ఞానాన్ని తెలియ పరుస్తాయి. ఉపనయనం తరువాత తండ్రిగారి బోధలు, 18వ ఏట రామకృష్ణానంద పరబ్రహ్మం ఉపదేశం చేసిన రామ షడక్షరీ మంత్ర ప్రభావం, తల్లి అలవర్చిన భక్తి సంగీతాలు బాల్యంలోనే బీజాంకురాలై త్యాగ రాజస్వామి వారిలో మూర్తీభవించాయి. నేటి ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా కంభం మండలం కాకర్ల గ్రామంలో, 1767 లో మే 4న, తెలుగు వైదిక కుటుంబీకులైన కాకర్ల రామబ్రహ్మం, సీతమ్మ పుణ్య దంపతులకు త్యాగరాజు మూడవ సంతానంగా జన్మించారు. ఆయన జన్మనామం కాకర్ల త్యాగ బ్రహ్మం. ములకనాడు తెలుగు బ్రాహ్మణులు, త్రిలింగ వైదీకులు, అయన పూర్వీకులు ప్రస్తుత ప్రకాశం జిల్లా కంభం మండలంలో కాకర్ల అను గ్రామం నుండి తమిళ దేశానికి వలస వెళ్లారు. తండ్రి తంజావూరు ప్రభువు శరభోజి వద్ద ఉండే వారు. తాత గిరిరాజ కవి. త్యాగ బ్రహ్మం విద్యకోసం, తిరువారూర్ నుండి తిరువయ్యూరు వెళ్లారు. అక్కడ సంస్కృతం, వేద వేదాంగములు ఆమూలాగ్రంగా పఠించి, శొంఠి వెంకట రమణయ్య వద్ద, భక్తిశ్రద్ధలతో సంగీతంలో ప్రావీణ్యం సంపాదించు కున్నారు. తండ్రి పిన్న వయసు నందే స్వర్గ ప్రాప్తి నొందగా, అన్నదమ్ముల మధ్య భాగ పరిష్కారంలో, తమ వంతు వచ్చిన, శ్రీరామ లక్ష్మణ కుల విగ్రహాలను పూజిస్తూ, "ఉ ఛ" వృత్తి స్వీకరించి, ఇష్ట దైవమైన శ్రీ రాముని పై కృతుల రచనలో అధికభాగం గడిపారు. త్యాగయ్య 96 కోట్ల శ్రీరామ నామ జపం ఆచరించి భగవద్దర్శనం, ఆశీర్వచనం పొందారని చెబుతారు.

# ఈనెల 6తేది నుండి 8 వరకు శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి వారి 332వ అఖండ దీపారాధన మహోత్సవాలు



**మెహిదీపట్నం,మే 04 (సూర్యరేఖ)** కార్వాన్ నియోజకవర్గం పరిధిలోని సాహుకారి కార్వాన్,హనుమాన్ స్ట్రీట్ లోని శ్రీ పంచముఖ బ్రహ్మ దేవాలయము యందు విశ్వకర్మ సేవా సంఘం కార్వాన్ ఆద్వర్యంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి వారి 332వ అఖండ దీపారాధన పల్లకి సేవ మహోత్సవాలు స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర వైశాఖ శుద్ద నవమి మంగళవారం 6 తేది నుండి వైశాఖ శుద్ధ ఏకాదశి గురువారం 8 తేది వరకు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని పత్రిక సమావేశంలో విశ్వకర్మ సేవా సంఘం అధ్యక్షులు అధ్యక్షులు సి.నరహరి చారి తేలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమం వివరములు వెల్లడించారు.6న మంగళవారం వైశాఖ శునవమి ఉ 8 గంల నుండి 9.30నిల వరకు కలశపూజ, గణేశ పూజ అంకుర్పాణం ధ్వజారోహణం 10.30నిలకు శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి అష్టోత్తర శతనామావళి సహిత హృదయపుష్పాంజలి 11.30నిల నుండి మ 2.గంల వరకు కళ్యాణం ప్రసాద వితరణం అన్నదానం,సా.6గం?లకు ఊరే గింపు ఉంటుందన్నారు.7న బుధవారం వైశాఖ శు దశమి ఉ.9.30నిఎఎల నుండి మ12.00 గంల వరకు నిత్యపూజలు,శ్రీ స్వామివారి ఆరాధన,మహా నైవేద్యము,8.30నిల నుండి క్రాంతిభవన్ భజన మండలి,శ్రీ విశ్వాంజనేయ భక్త సమాజం,కిశోర్ భజన మండలిలచే భజన కార్యక్రమం ఉంటుంద న్నారు.8న గురువారం,వైశాఖ శుఏకాదశి ఉ:10.30నిలకు నిత్యపూజలు చక్రతీర్తము శ్రీ స్వామి వారి పల్లకి సేవ కార్యక్రమాలలో మీరు కుటుంబ సమేతంగా పాల్గొని తీర్థ ప్రసాదలను స్వీకరించి స్వామివారి దివ్యాను గ్రహపాత్రులై ధన్యజీవులై తరించగలరని నరహరి చారి విన్నవించారు.ఈ సమావేశంలో హనుమాన్ స్ట్రీట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నామని రాజు వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్యాల భాస్కర్ సలహా దారులు ఆర్.ప్రేమచారి,కో-శాధికారి ఆర్,రమేష్ చారి,అనంత చారి,వినయ్ కుమార్ తధితరులు పాల్గొన్నారు.

## కాలభైరవ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ రావు,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు





**ఉప్పల్,మే 04(సూర్యరేఖ)** ఉప్పల్ భగాయత్ లోని శ్రీ కాల భైరవస్వామి దేవాలయంలో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,లు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ...ఆ కాల భైరవ స్వామి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కన్నయ్య పంతులు,ఉప్పల్ డివిజన్ నాయకులు ఆకుల మహేందర్,జెట్టా కిషోర్,పిల్లి నాగరాజు, చింతల నరసింహారెడ్డి నిరంజన్ చారి,చిలుకూరి శ్రీకాంత్ బిఎస్ఎన్ఎల్ రాజు,ఆలయ కమిటీ ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ మురుగు నీటి సమస్య అధికారులకు పాలకులకు పట్టదా





ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ

**ఉప్పల్,మే 04 (సూర్యరేఖ)** ఉప్పల్ సర్కిల్ రామంతపూర్ నుండి ఉప్పల్ వెళ్లే ప్రధాన రహదారి ఐడిఏ మోడ్రన్ బేకరీ వద్ద కొన్ని నెలలుగా డ్రైనేజీ మురుగు నీరు రోడ్డుపై చేరి వాహనదా రులు,బాటసారిలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.ఒకవేళ వర్షం పడితే ఈ మార్గం నందు మురుగునీరు రోడ్డుపై భారీగా చేరుకొని ప్రజలు అనేకఇబ్బందులకు గురవుతున్నారు. సమస్య పాలకులకు,అధికారులకు తెలిసిన ప్రయోజనం లేకుండాపోయింది. మురుగునీటిలో నిత్యం నడవడంతో ప్రజలు అనేక రోగాల బారిన పడే ప్రమాదం ఉన్నది.ఇప్పటికైనా అధికారులు డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఎర్రం శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను సన్మానించిన బీఆర్ఎస్ నేత పిల్లి నాగరాజు



**ఉప్పల్,మే 04(సూర్యరేఖ)**ఉప్పల్ బాగాయత్ లోని కాల భైరవ స్వామి దేవాలయంలో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి,లు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని శాలువాతో ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజ్ ముదిరాజ్ ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## మానవులకు నాగరికత నేర్పినది సాగర జాతి..

అంబటి అనీల్ సాగర్.



**మెహిదీపట్నం,మే04(సూర్యరేఖ)** కార్వాన్ నియోజకవర్గం పరిధిలోని ఉప్పర్ భస్తీ ప్రాంతంలోని సాగర సంఘం వద్ద భగీరథ మహార్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంఘ సేవకులు అంబటి అనీల్ సాగర్ హాజరై భగీరథ మహార్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను మననం చేసుకున్నారు.ఈ సందర్భంగా అంబటి అనీల్ సాగర్ మాట్లాడుతూ. మానవులకు నాగరికత నేర్పినది సాగర జాతి అని అన్నారు.తపస్సుతో గంగను దివి నుంచి భువికి దించిన భగీరథుడు మహా తపస్వీ అన్నారు. కపిల సాధువు శాపం నుండి తన 60వేల మంది మునిమనుషులకు మోక్షం లేదా విముక్తి పొందడానికి భగీరథుడు గంగానది రూపంలో తీసుకువచ్చాడని అన్నారు.పట్టుదలకు మారుపేరుగా భగీరథుడు నిలిచారని తెలిపారు. ఆయన స్ఫూర్తితో సగరులు ఆర్థిక, సామాజిక రాజకీయ రంగాల్లో రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బురుపల్లి నర్సింగరావు,కొండల ముఖేష్ సాగర్,చందుపట్ల వినోద్ సాగర్,ఔషట్టి చంద్రకాంత్,సంఘ సభ్యులు,బస్తీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ కులగణన చెత్త బుట్టలోకే రూ.160 కోట్లు ప్రజాధనం వృధా..

వెంకటేష్ యాదవ్



**మెహిదీపట్నం,మే04 (సూర్యరేఖ)** దేశ వ్యాప్తంగా జనగణనతో పాటు కులగనన చేపట్టాలన్న ప్రధాని నరేంద్ర మోడీ ఆలోచనతో కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ నిర్ణయానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన చెత్త బుట్టలోకే నా యని భారతీయ జనతా పార్టీ జియాగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్ అన్నారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వ కులగణన ప్రకటనతో చెల్లని కాంగ్రెస్ కులగణన,రూ.160 కోట్లు ప్రజాధనంతో నిర్వహించిన తెలంగాణ కులగణన చెత్త బుట్టలోకే నాయని ఆవేదన వ్యక్తం చేసారు.కేంద్ర ప్రభుత్వ కులగణన ముందే తెలిసిన రాహుల్ గాంధీ చెల్లదని ముందే తెలిసిన రాహుల్ గాంధీ మెప్పు కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వంచే కులగణన చేయించారా అనే అనుమానం వెంకటేష్ యాదవ్ వ్యక్తం చేసారు.తప్పుల తడకగా కులగణన,బీసీల జనాభా భారీగా తగ్గిందని అన్నారు.బీసీ రిజర్వేషన్లకు పంగనామంతో బీసీలకు శఠగోపం పెట్టరని,మొత్తానికి 160 కోట్లు ప్రజాధనం వృధా అయిందని,రేవంత్ సర్కార్ నేటికీ ఎన్యుమరేటర్లకు జీతం పెండింగ్ పెట్టిందని వెంకటేష్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రపంచ యాత్రికుడు అన్వేష్‌పై కేసు

**హైదరాబాద్ :** ప్రముఖ యూట్యూబర్ 'నా అన్వేషణ' అన్వేష్‌పై సైబరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. తెలంగాణ డీజీపీతో పాటు పలువురు ప్రముఖులపై తప్పుడు వ్యాఖ్యలు చేశాడనే అభియోగం అతనిపై నమోదు అయినట్లు సమాచారం. ప్రపంచ దేశాలన్నీ చుట్టేస్తూ.. తెగ ఎంజాయ్ చేసేస్తూ.. ఆ వీడియోలను అప్‌లోడ్ చేస్తూ పాపులారిటీతో పాటు డబ్బులు సంపాదించుకుంటున్నాడు అన్వేష్. అయితే.. తాజాగా బెట్టింగ్ యాప్‌ల ప్రచారం పేరుతో.. తెలంగాణ డీజీపీ జితేందర్, మెట్రో ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి, ఐఏఎస్ అధికారులు శాంతికుమారి, దాన కిశోర్, వికాస్‌రాజు తదితరులు రూ.300 కోట్లు కొట్టేశారంటూ ఓ వీడియో ద్వారా అతను వ్యాఖ్యలు చేశారట. అయితే అన్వేష్ అవాస్తవ, తప్పుడు సమాచారం ప్రచారం చేశారంటూ పోలీసులు సుమోటోగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ప్రజల్లో గందరగోళం సృష్టించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ అధికారులు, చట్టబద్ధమైన సంస్థల ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు.. పరువుకు భంగం కలిగించేలా వీడియో ఉంది. అధికారుల విశ్వసనీయతను దెబ్బతీసేలా.. ప్రభుత్వం మీద వ్యతిరేకత, ద్వేషాన్ని కలిగించేలా ఆ వీడియో ఉంది. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసేలా వీడియో చేసిన కంటెంట్ క్రియేటర్ అన్వేష్ మీద చర్యలు తీసుకోవాలి అని సైబర్‌క్రైమ్ ఠాణా కానిస్టేబుల్ ఫిర్యాదు చేశారు.

# ఐఫోకస్ మిషన్ సూపర్ సండే కార్యక్రమంలో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






**ఉప్పల్,మే 04 (సూర్యరేఖ)** ఉప్పల్ లో ఐఫోకస్ మిషన్ ఆధ్వర్యంలో సూపర్ సండే కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. ఆధ్యాత్మిక గురువు సద్గురు శివానంద మూర్తి మార్గనిర్దేశంలో వాసుదేవ శర్మ నాయకత్వంలో నవంబర్ 21 తేదీన ప్రారంభమైన ఐ ఫోకస్ మిషన్ దిగ్విజయంగా ముందుకు సాగటం సంతోషకరం అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో ఏకాగ్రత మహిళల్లో ఆత్మ విశ్వాసం ఉద్యోగుల్లో సమర్థత యువతలో చైతన్యం వ్యాపారుల్లో నైపుణ్యం,మొత్తం మీద సమాజ సాధికారతకు మీరు చేస్తున్న కృషి ఎంతో గొప్పదని పేర్కొన్నారు. ఇక్కడ చెబుతున్న ఏడు అంశాలు. ఫిట్నెస్ లర్నింగ్, కెరియర్ ఫ్యామిలీ స్పిర్చువాలిటీ పవర్ సర్కిల్ అండ్ పర్సనల్ వెల్ బీయింగ్ అనేవి ప్రతి ఒక్కరికీ ఎంతో ముఖ్యం అని స్పష్టం చేశారు. పవర్ ఫుల్ లైఫ్ లీడ్ చేయడానికి పవర్ ఫుల్ సొసైటీ రూపుదిద్దుకోవడానికి దోహదం చేస్తాయి. ఏవైనా సమస్యలు వస్తే అందరూ రాజకీయనాయకుల వైపు చూస్తున్నారు. రాజకీయ నాయకులకు బాధ్యత ఉన్నట్లే ప్రతి పౌరుడికి బాధ్యత ఉంటుందని,మన రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కుల గురించే అందరూ మాట్లాడుతారు కానీ,ప్రాథమిక విధుల గురించి ఎవ్వరూ మాట్లాడరని,ఎందుకంటే అవి తాను పాటించాల్సి వస్తుందన్నారు.కండ్ల ముందు కనిపించే సమస్యలే. ఒక్క ప్రయత్నం చేస్తే పరిష్కారం లభించేవే..కానీ చాలా మంది మనకు ఎందుకులే అని వెళ్లిపోతారని అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఫోకస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# 249వ వారం బాబాసాహేబ్ కు ఘన నివాళి





## ...న మాల సమర్పించిన వేణు

**ఉప్పల్,మే 04 (సూర్యరేఖ)** ఉప్పల్ జైభీమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతి వారం ప్రపంచ మేదావికి మణిహారం కార్యక్రమంలో భాగంగా 249వ ఆదివారం ఉప్పల్లోని నాలెడ్జి పార్క్ లోని బోదిసత్వ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి బషీర్ భాగ్ కు చెందిన వేణు ...న పూల మాల వేశారు.ఈ సందర్భంగా జై భీమ్ అసోసియేషన్ నేతలు మాట్లాడుతూ...గత 249 వారాలుగా ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా కోసాగిస్తున్నమని,ఇదే విధంగా భవిష్యత్తులో కూడా కొనసాగించాలి 250 వ వారం సందర్భంగా ఘనంగా ఒక సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో జై భీమ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్ర బాలరాజు కోశాధికారి రాపోలు రవి, ఉపాధ్యక్షులు ఏసూరి బలపోచయ్య,జై భీమ్ అసోసియేషన్ నేత నాగోల్ రమేష్,సాయిప్రసాద్, వేణు,సలహాదారు జొన్న పల్లి క్రాంతి రాజు పాల్గొన్నారు.

# అకాల వర్షం అపార నష్టం..





**ఈదురు గాలులు రాళ్లతో కూడిన భారీ వర్షం..**
**వర్షానికిసబ్ మార్కెట్ యార్డ్ లో తడిసి ముద్దయిన వరి ధాన్యం..**
**ఈదురు గాలులకు నేలరాలిన మామిడికాయలు..**
**రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం అందించాలి..**

**నిజాంపేట,మే04(సూర్యరేఖ)**మండల వ్యాప్తంగా ఆదివారం ఈదురుగాలులు రాళ్లతో కూడిన భారీ వర్షం కురిసింది.ఈ అకాల వర్షానికి చాలా చోట్ల చెట్లు నేల కొరిగాయి.ఈ రాళ్ల వానకు వడ్లతో పాటు మామిడికాయలు నేల రాలి పోవడం జరిగింది.నిజాంపేట సబ్ మార్కెట్ యార్డులో రైతులు కల్లాలలో ఆరబోసిన వారి ధాన్యం పూర్తిగా తడిసి ముద్దవ్వడంతో రైతులు ఆందోళన గురవుతున్నారు.ఈ వరి ధాన్యం కాంటాలు ఆలస్యం కావడం వల్లనే రైతులకు నష్టం వాటిల్లిందని రైతుల ఆరోపిస్తున్నారు.ఇకనైనా ఈ అకాల వర్షాలకు తడిసిన వరి ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయాలని మామిడి తోట రైతులకు నష్ట పరిహార అందించేలా



చూడాలని రైతులు వేడుకుంటున్నారు.

## నేతన్నల ఆత్మహత్యలతో సిరిసిల్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఉరిసిల్లగా మార్చింది..

**తెలంగాణ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్**



**మెహిదీపట్నం,మే04 (సూర్యరేఖ)** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికులను పూర్తిగా విస్మరించిందని సిరిసిల్లలో నేతన్న ఆత్మహత్యలకు పూర్తి భాద్యత ప్రభుత్వానిదేనని తెలంగాణ పద్మశాలి యువజన సంఘం అద్యక్షుడు అంబటి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తాళ్లగడ్డలో ఏర్పటు చేసిన సమావేశంలో అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన సుందరయ్యనగర్ కు చెందిన బత్తుల విఠల్ (54) అనే నేత కార్మికుడు అప్పుల బాధతో ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు.గత కొంత కాలంగా సరైన ఉపాధి లేకపోవడంతో,చేసిన 3 లక్షల పైగా అప్పులు ఎలా తీర్చాలో తెలియక విఠల్ ఉరి వేసుకోగా కుటుంబ సబ్యులు విఠల్ ను హుటాహుటిన ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో పార్టీ అధినేత కెసిఆర్ నేతన్నలకు చేతినిండా పనిక ల్పించేవాడని,కాని రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనలో చేనేత కార్మికులకు చెయ్యడానికి పనిలేకుండా పోయిందని,మృతుని కుటుంబాన్ని అన్ని విదాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని అంబటి శ్రీనివాస్ డిమాండ్ చేసారు.

## బుడగ జంగాల స్మశాన వాటికలో వారం రోజుల్లో అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం:

**కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్**



**ఉప్పల్,మే 04 (సూర్యరేఖ)** నాచారంలో అన్నపూర్ణ కాలనీలోని బుడగ జంగాల స్మశాన వాటిక అభివృద్ధి కొరకు రూ.50 లక్షల నిధులు మంజూరు చేయించినందుకు నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ కు బుడగ జంగాల సంఘ పెద్దలు కృతజ్ఞతలు తెలియజేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...ఇచ్చిన మాట ప్రకారం తొందర్లోనే స్మశాన వాటిక అభివృద్ధి చేయడానికి రూ.50 లక్షలు మంజూరు చేయడం జరిగిందని,టెండర్ ప్రక్రియ పూర్తి అయిందని తెలిపారు.ఈ వారంలో స్మశాన వాటికలో అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని కార్పొరేటర్ బుడగ జంగాల సంఘం పెద్దలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కె.నర్సింహ. వి.కిష్టయ్య ఎ.నరసింహ కె.శంకర్,లడ్డు,శివరామ్, టి.కృష్ణ వి.సుధాకర్ సి.మల్లేష్ కె.రాము వి.శ్రీకాంత్, ఎ.రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన






**ఉప్పల్,మే 04(సూర్యరేఖ)** ఉప్పల్ మినీ శిల్పారామంలో శ్రీనటరాజ నృత్య కళానిలయం గురువు గోకరా శ్రీలత శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. మూషిక వాహన స్వాగతం ఏకదంతాయ ముద్దుగారే యశోద,జతిస్వరం,జయ జనార్ధన కృష్ణ అయిగిరి నందిని,పలుకే బంగారమాయెనా,పంచభూతాలు, బ్రహ్మమొక్కటే అదివో అల్లదిగో,గరుడ గమన,శివ తాండవం తరంగం జానపద నృత్యాలను కళాకారులూ తనిష్క శర్మ, ధన్విని,వర్షిత,మనోజ్ఞ, లాస్య హైతిక్ష సాయి నందిత,శివాని,తన్వి,జోషిక, లక్ష్మి ప్రసన్న అక్షర రుత్విక హైందవి నిత్య రాజేశ్వరి, ప్రతియ రెడ్డి,జస్విత,అధ్య మొదలైన వారు ప్రదర్శించారు.

# ఉప్పల్ సౌత్ స్వరూప్ నగర్ ప్రధాన రహదారిపై మురుగునీరు ప్రవాహం





**పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు..దుర్గంధ భరితంగా మారిన ప్రధాన రహదారి**

**సమస్య పరిష్కరించకపోతే ఆందోళన చేస్తాం..**

**సౌత్ స్వరూప్ నగర్ కాలనీవాసులు**



**ఉప్పల్,మే 04(సూర్యరేఖ)** ఉప్పల్ సౌత్ స్వరూప్ నగర్ మెయిన్ రోడ్డు పూర్తిగా డ్రైనేజీ నీరు ప్రవహించడంతో కాలనీవాసులు ఆ రోడ్డుగుండ వెళ్లే ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. మురుగు డ్రైనేజీ నీరు మోకాలు లోతు ప్రవహించడంతో పాదచారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వాహనదారులు పడుతున్న ఇబ్బందులు అంతా ఇంతా కాదు. దుర్గంధ భరితమైన మురుగునీరు రోడ్డుపై ప్రవహించడంతో ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. సౌత్ స్వరూప్ నగర్ మెయిన్ రోడ్డు పూర్తిగా డ్రైనేజీ నీటితో నిండిపోవడంతో కాలనీకి వెళ్లాలంటే కాలనీవాసులు నానా తంటాలు పడాల్సి వస్తుంది. సౌత్ స్వరూప్ నగర్ కాలనీ మెయిన్ రోడ్డు కిరువైపులో ఉన్న కాలనీలా డ్రైనేజీ నీరంతా ప్రధాన రహదారిపై రావడంతో డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి.ఈ పరిస్థితిని అధికారులకు దృష్టికి ఎన్నోసార్లు విన్నవించుకున్నప్పటికిని తనకేమీ పట్టనట్లు వ్యవహరిస్తూ తాత్కాలిక మరమ్మతులు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇదే ప్రధాన రహదారి గుండా దాదాపు 30 కాలనీలవాసులు రాకపోకలు కొనసాగిస్తుంటారు. అవుట్లెట్ లేని కారణంగా అనునిత్యం డ్రైనేజీ పొంగిపొర్లతో స్వరూప్ నగర్ కాలనీవాసులకు శాపంగా మారుతుంది.డ్రైనేజీ సమస్యను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని సౌత్ స్వరూప్ నగర్ కాలనీ ప్రతినిధులు బర్ల కృష్ణ శివప్రసాద్,మహేశ్వర్,రాజు రెడ్డి,శ్రవణ్ కుమార్ గౌడ్,గురుమూర్తి,రమేష్ రాజు కృష్ణ హెచ్చరిస్తున్నారు.

## ఉప్పల్ బాగాయత్ లో "వేవ్ హెయిర్ అండ్ స్టైల్ సెలూన్" ప్రారంభించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,మే 04 (సూర్యరేఖ)** ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి "వేవ్ హెయిర్ అండ్ స్టైల్ సెలూన్" ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వేవ్ సలూన్ ఫ్రాంఛైజీ ఓనర్స్ నిఖిల్ రెడ్డితో పాటు విప్లవ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాండు రంగారెడ్డి,అచ్చిన శ్రీనివాస్,పాక పవన్ తుమ్మల దేవిరెడ్డి,గజ్జల వెంకట్ రెడ్డి,భాస్కర్ రెడ్డి ప్రశాంత్ మోహన్ యాదవ్ రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి విజయ్,శ్యామ్ తిరుపతి పాల్గొన్నారు.

## దివి నుండి భువికి గంగను తీసుకువచ్చిన మహనీయుడు భగీరధుడు

**ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలో**

**జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**



**మంచిర్యాల,మే04(సూర్యరేఖ)** తన ముత్తాతలకు స్వర్గ ప్రాప్తి లభించడానికి కఠోర తపస్సు చేసి దివి నుండి గంగను భూమికి తీసుకువచ్చిన మహనీయుడు భగీరథ మహర్షి అని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భగీరథ మహర్షి జయంతి వేడుకలకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్ తో కలిసి హాజరై భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..సగరుని మునిమనవడు అయిన భగీరథుడు కఠోర తపస్సు చేసి గంగను భువికి తీసుకువచ్చాడని చరిత్ర చెబుతుందని అన్నారు.సగరుని వంశస్థులు భవన నిర్మాణ పనులు చేపడతారని,ఉప్పు విక్రయదారులుగా,కార్మికులుగా ఉన్న వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు.భవన నిర్మాణ రంగంలో శిక్షణ అందించి,అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.భగీరథ మహర్షి విగ్రహం ఏర్పాటు చేయాలని సగర కులస్తులు కోరగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రవుఫ్ ఖాన్,సాంఘిక సంక్షేమాధికారి రవీందర్ రెడ్డి, జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్,సాంఘిక సంక్షేమశాఖ ఈడి దుర్గాప్రసాద్,సంక్షేమ అధికారులు, భగీరథ వంశస్థులు,డిఆర్ పిలు,తదితరులు పాల్గొన్నారు.

## ఓంకార్ శతజయంతి పోస్టర్స్ ఆవిష్కరించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్..



**బెల్లంపల్లి,మే04(సూర్యరేఖ)**బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అమరజీవి కామ్రేడ్ ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ సభ పోస్టర్ ని ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆవిష్కరించారు.ప్రజా సేవకుడు,ఎమ్మెల్యే అయినా ఓంకార్ ఎలాంటి ఆడంబరాలు లేకుండా ప్రజల కోసమే జీవితం అంకితం చేసిన వ్యక్తి అని ఎమ్మెల్యే వినోద్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్,సహాయ కార్యదర్శి వెంకటేశ్,తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూలు కులాల హక్కుల పరిరక్షణ సంఘం హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులుగా కట్ట భాస్కర్ రావు



**ఉప్పల్,మే 04 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శేఖర్ మాస ఆధ్వర్యంలో హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులుగా కట్ట భాస్కర్ రావుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ నాయకులు రాజు వస్తాద్ హాజరయ్యారు.ఈ మేరకు కట్ట భాస్కర్ రావుకు నియామక పత్రాన్ని ఆదివారం లోయర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ భవన్ లో రాజువస్తాద్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కట్టా భాస్కరరావు మాట్లాడుతూ...తనపై నమ్మకం ఉంచి హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడిగా నియమించిన మేడ్చల్ జిల్లా షెడ్యూలు కులాల హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షులు మాస శేఖర్,జాతీయ నాయకులు రాజు వస్తాద్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సంఘం ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో నవీన్ సుమన్ , సత్యనారాయణ సుధాకర్ రాంబాబు సందీప్, భూషణ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ..





**శివంపేట,మే 04(సూర్యరేఖ)** శివంపేట్ మండల కేంద్రంలోని పామండ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి చేతులమీదుగా జరిగింది.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సభ్యులకి డబ్బులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,అంబేద్కర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రారంభించేది ఎప్పుడు..?







**ఐకెపి కొనుగోలు కేంద్రాలను సందర్శించని ఏపీఎం..**
**ఈ అకాల వర్షాలతో అయోమయానికి గురవుతున్న రైతన్నలు..**
**త్వరతగతిన కాంటాలను ప్రారంభించాలని వేడుకుంటున్న గ్రామ రైతులు..**

**నిజాంపేట,మే04(సూర్యరేఖ)**మండల పరిధిలోని నందగోకుల్ గ్రామంలో ఐకెపి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం గత 20 రోజుల క్రితం కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించినప్పటికీ నేటికీ కాంటాలు ప్రారంభిం చలేదని రైతులు ఆందోళన గురవుతున్నారు.ఈ అకాల వర్షాలకు ఎండబోసిన ధాన్యం కాస్త తడుస్తాయో అని రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. కల్లాలలో వడ్లు ఎండ పోసి టాపర్ల ను కిరాయికి తెచ్చుకొని కప్పుకున్నామని రైతులు అంటున్నారు. కొనుగోలు కేంద్రాలకు ఇప్పటికీ హమాలీలు రాకపోవడం ఏమిటని.? రైతులు ప్రభుత్వ అధికారులను గ్రామ రైతులు ప్రశ్నిస్తున్నారు.ఐకెపి ఆధ్వర్యంలో సుమారు 5 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ప్పటికీ కొనుగోలు కేంద్రాలను ఒక్కసారి కూడా "ఏపీఎం" సందర్శించకపోవడం దురదృష్టకరమ న్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ చూపి వడ్ల ధాన్యం కొనుగోలు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని రైతులు వేడుకుంటున్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు..

### సింగరేణి పాఠశాల గొప్పతనాన్ని గుర్తు చేసుకున్న విద్యార్థులు..

**మందమర్రి,మే 04(సూర్యరేఖ)** మందమర్రి పట్టణంలోని సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలలో 1999 -2000 సంవత్సరంలో పదోవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఆదివారం మందమర్రి సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలలో నిర్వహించుకున్న వేడుకలకు ఎక్కడెక్కడో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ ఆత్మీయులను కలవడానికి ఆత్రుతగా అప్పుడు విద్యను అభ్యసించిన పాఠశాలకు చేరుకున్నారు. గురువులు కూడా వారి విద్యార్థుల బాగోగులు తెలుసుకోవడానికి వారినుండి ఆశీస్సులు పొందడానికి పాఠశాలకు చేరుకున్నారు. గురువులకు వందనాలు తెలుపుతూ వారిని ఘనంగా సత్కరించారు.సింగరేణి పాఠశాలలో చదువుకొని 25 వసంతాలు పూర్తి చేసుకున్న పూర్వ




విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అత్యంత ఘనంగా నిర్వహించారు.సింగరేణి పాఠశాల గొప్పదనాన్ని, వారు చదువుకున్న నాటి స్మృతులను గుర్తు చేసుకుంటూ అందరూ ఆహ్లాదంగా ఆనందంగా గడిపారు.వీలు చేసుకుని అవకాశం ఉన్న ప్రతిసారి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకోవాలని వారు తీర్మానం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి రావడం అభినందనీయం

**కామారెడ్డి,మే04 (సూర్యరేఖ)** బిబిపేట్ మండల కేంద్రంలో ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త 53వ జన్మదిన సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరానికి నిర్వహించారు. మెగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ టూరిజం కార్పొరేషన్ డెవలప్మెంట్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త,జైళ్ల శాఖ హైదరాబాద్ రేంజ్ డిఐజి దుద్దెల శ్రీనివాస్,లు హాజరయ్యారు.తలసేమియా వ్యాధితో బాధపడుతు న్న చిన్నారుల కోసం రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాతలందరికీ అభినందనలు తెలియ జేస్తూ ప్రశంస పత్రాలను,స్టీల్ వాటర్ బాటిల్స్ ను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ...తన జన్మదినానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞ తలు తెలియజేస్తూ భవిష్యత్తులో తల సేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తామని కామారెడ్డి రక్తదాతల సమూ హం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సంయుక్తంగా ఇప్పటివరకు 3 వేల యూనిట్ల రక్తాన్ని చిన్నారుల కోసం అందజేయడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చిన్నారుల ప్రాణాల కాపాడడం కోసం మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహిస్తామని అన్నారు.ఈ సందర్భంగా జైళ్ల శాఖ హైదరాబాద్ రేంజ్ డీఐజీ దుద్దెల శ్రీనివాస్, ఐవిఎఫ్ సేవాదళ్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు మాట్లాడుతూ. ఉప్పల శ్రీనివాస్ గుప్తా చేస్తు న్న సామాజిక సేవా కార్యక్రమాలు ఎంతో ఆదర్శనీయమని ఏడు వేల మంది ఆడపిల్లల పెళ్లిళ్లకు పుస్తె,మట్టల ను అందజేసిన గొప్ప మానవతావాది,అని వాసవి క్లబ్ బీబీపేట్ కు ఐదు కూలర్ల ను తన జన్మదినం సంద ర్భంగా అందజేస్తానని వారికి ఉన్న సామాజి క సేవా దృక్పథానికి నిదర్శనంగా కనబడు తుందని అన్నారు. జన్మదినం సందర్భం గా కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలియజే యడం జరిగింది.



మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు ఉప్పల పౌండేషన్ ఆధ్వర్యం లో కొనసాగించాలని ఆకాంక్షించారు. ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో కంటి పరీక్షలను అవసరమైన వారికి కళ్లద్దాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్,ఉపాధ్యక్షులు పర్శ వెంకటరమణ,వాసవి క్లబ్ అధ్యక్షుడు నాగభూషణం కార్యదర్శి ఉప్పల సాయినాథ్ కోశాధికారి రెడ్డిశెట్టి నాగభూషణం మాజీ డిప్యూటీ గవర్నర్ దుద్దెల విశ్వప్రసాద్ అంతర్జాతీయ వాసవి క్లబ్ కోఆర్డినేటర్ బాశెట్టి నాగేశ్వర్,బచ్చు చంద్రశేఖర్ పబ్బు యాదగిరి,రెడ్ శెట్టి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

### చల్మెడలో కొలువు దీరిన బండకింద మల్లన్న స్వామి..



**నిజాంపేట,మే04(సూర్యరేఖ)** కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం బండ కింద మల్లన్న స్వామి అని ప్రజల ప్రగాఢ నమ్మకం. నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన ఆలయం బండ కింది మల్లన్న స్వామి, ఈ ఆలయం సుమారు 50 సంవత్సరాల క్రితం బండ కింద మల్లన్న స్వామి కొలువు దీరాడు.ప్రతి సంవత్సరం ఉగాది పండుగ రోజు స్వామివారికి బండ్ల ఊరేగింపు కార్యక్రమాన్ని గ్రామస్తుల సహకా రంతో ఘనంగా నిర్వహిస్తారు.ప్రతి ఆదివారం స్వామివారికి భక్తులు పెద్ద ఎత్తున వచ్చి మొక్కలు చెల్లించుకుంటారు.కోరిన వారికి కోరికలు నెరవేర్చే మల్లన్న స్వామిని ఒగ్గు కళాకారులు మల్లన్న పట్నాలు,రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలు శివసత్తుల సిగాలు మధ్య స్వామివారిని కొలుస్తారు.

### బాలవికాస కూల్ వాటర్ ప్లాంట్ కొరకు ఆర్థిక సాయం..




**నిజాంపేట,మే04(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని బాల వికాస వాటర్ ప్లాంట్ను ఆధునికరించడానికి అలాగే కూల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు కోసం తమ వంతు సహాయంగా ప్రముఖ సంఘ సేవకులు చలమేటి భాగ్యలక్ష్మి-నరేందర్ రూ.21,111 విరాళంగా అందించారు.గ్రామ అభివృద్ధికి సామజిక సేవ కార్యక్రమాలలో తన వంతు సహాయ సహకారా లు ఎల్లవేళలా ముందుంటామని తెలిపారు.అదేవిధంగా గ్రామంలో కూల్ వాటర్ ప్లాంట్ కొరకు దాతలు ముందుకు రావాలని బాలవికాస వాటర్ ప్లాంట్ నిర్వాహకులు కోరారు.ఈ కార్యక్రమంలో జీడి తిరుపతి గౌడ్,జిపి స్వామి,వినయ్ గౌడ్,బట్ట మహేష్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

### పేద ఇంటికుటుంబానికి అండగా వెంకటేష్ గౌడ్ మిత్రులు..



**శివంపేట,మే04(సూర్యరేఖ)** సోమవారం జరగబోయే మా మిత్రులు కల్యాణ్ కోడలు సాయి మహాలక్ష్మి,ప్రశాంత్ రెడ్డి వివాహానికి రూ.30వేలు, 3 గ్రాముల బంగారం పూస్తే మెట్లను కానుకగా ఉదండపురం వెంకటేష్ గౌడ్ ఇవ్వడం జరిగింది.

### పుస్తె మట్టెలు అందజేత..



**శివంపేట,మే 04(సూర్యరేఖ)** జాతీయ సేవా రత్న అవార్డు గ్రహీత,బీసీ సంఘం సీనియర్ నాయకులు బండారి గంగాధర్ తన పుట్టినరోజు సందర్భంగా మెదక్ జిల్లా నర్సాపూర్ మండలంలోని చిన్న చింతకుంట గ్రామానికి చెందిన జనుముల సుజాత,మల్లేష్ దంపతుల కూతురు లావణ్య (మౌనిక)వివాహానికి పుస్తె మెట్టెలు బహూకరించడం జరిగింది. అలాగే కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ ముద్దుబిడ్డ జనుముల నెల్లూరు ముదిరాజ్ భూమయ్య, జనుముల గణేష్ ముదిరాజ్,జనుముల చంద్రయ్య, దుర్గయ్య ఆంజనేయులు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.చంద్రశేఖర్**



**కామారెడ్డి,మే04(సూర్యరేఖ)** ఈనెల 20వ తేదీన దేశవ్యాపితంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే.చంద్రశేఖర్ కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయం దగ్గర జరిగిన కామారెడ్డి పట్టణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మిక చట్టాలను యజమానులకు అనుకూలంగా మార్చారని 4 లేబర్ కోడ్ లను తెచ్చి కార్మికులకు హక్కులు లేకుండా చేశారని విమర్శించారు.పోరాడి సాధించుకున్న హక్కులన్నింటిని హరించే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని,కనీసం సంఘం పెట్టుకునే హక్కు కూడా లేకుండా చేస్తున్నదని ఆరోపించారు.ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు మారుస్తూ చట్టం చేశారని,కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశారు.బిజెపి ప్రభుత్వం రోజుకు 178 రూపాయలుగా నిర్ణయించిందని అన్నారు. ఎంపీలు,ఎమ్మెల్యేలకు లక్షల రూపాయల వేతనాలు ఇస్తూ కార్మికులకు మాత్రం ఉన్న వేతనాలను తగ్గిస్తున్నారని విమర్శించారు. ఒకవైపు నిత్యావసర వస్తువుల ధరలు పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలు పెంచుతూ మరోవైపు కార్మికుల నిజ వేతనాలను తగ్గిస్తుంటే కార్మికులు బతికేది ఎట్లా అని కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశంలోని కార్మిక సంఘాలు ఉద్యోగ సంఘాల ఫెడరేషన్లు మే 20వ తేదీన జాతీయ సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని తెలిపారు. ఈ సమ్మె ద్వారా కేంద్ర ప్రభుత్వం మెడలు వంచాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లాలోని అన్నిరంగాల కార్మిక వర్గం 20వ తేదీన జరిగే సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో అంగన్వాడి టీచర్లు,మినీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# బోరంచ పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్న అందోల్ నియోజకవర్గం కురుమ సంఘం ఉపాధ్యక్షులు నాగభూషణం









**అందోల్,ఏప్రిల్ 04 (సూర్యరేఖ)** పోచమ్మతల్లి మొక్కులో భాగంగా అందోల్ నియోజకవర్గం కురుమ సంఘం ఉపాధ్యక్షులు నాగభూషణం కురుమ బోరంచ అన్నదానం కార్యక్రమానికి రాయికోడ్ మండలంలోని కులమతాలకు అతీతంగా భారీగా హాజరయ్యారు.దుందాంగా దావత్ చేసుకొని ఒకరికి ఒకరు ఆప్యాతతోపలకరించుకొని నాగభూషణం కుటుంబానికి ఆదేవుడు పోచమ్మతల్లి ఆయురారోగ్యాలతో పిల్లాపాపలతో చల్లగా నిండు నూరేళ్లు చూడాలని వచ్చిన ప్రతి ఒక్కరు దీవించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతితులుగా మాజీ జడ్పీటీసీ మల్లికార్జున్ పటేల్,తాజా మాజీ మండల విద్య అధికారి అంజయ్య,మాజీ సర్పంచ్ ఇటికెపల్లి నవీన్ మిత్రులు పతురుసబ్,నాగ్వర్ సంగన్న,విట్టల్ జహీర్ రాజీవ్,టీవీ 9 కెమెరామ్యాన్,జంగి శ్రీకాంత్ రాగపూర్ సలీం రమేష్, యూసుపూర్ చంద్రశేఖర్ రెడ్డి,జర్నలిస్ట్ శేఖర్ రాయికోడ్ శివకుమార్ మాటూర్ పతురుసబ్,నాగ్వర్ మాజీ సర్పంచ్ పాండు పసియొద్దీన్,విట్టల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ పండరి నాగ్వర్ అనిల్ ముదిరాజ్, ఎమ్మార్పీఎస్ రాయికోడ్ మండలం అధ్యక్షులు శ్రీకాంత్ రాయికోడ్ మండలం మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాయిపల్లి కృష్ణ,పెద్దలోడి మొగులన్న బంధువులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# భావితరాలకు భగీరథుడు ఆదర్శప్రాయుడు








**సగరసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మర్కు నగేష్ సగర**

**రామాయంపేట,మే04(సూర్యరేఖ)** పట్టుదలకు ప్రతిరూపమైన భగీరదుడు భావితరాలకు ప్రత్యేకంగా ఆధునిక యుగానికి ఆదర్శప్రాయుడని సగరసంఘం మెదక్ జిల్లా ప్రధానకార్యదర్శి మర్కు నగేష్ సగర అన్నారు. ఆదివారం సగరుల(ఉప్పర) కులదైవం భగీరథ మహార్షి జయంతిని పురస్కరించుకొని రామాయంపేట పట్టణంలోని చిత్తరమ్మ దేవాలయంలో స్థానిక సగర సంగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భగీరథుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. శివుని ప్రత్యక్షం కోసం ఘోర తపస్సు ఆచరించి ఆయన మెప్పును సంపాదించి, గంగను దివి నుండి భూమిపైకి తీసుకువచ్చింది భగీరథుడెనన్నారు.ఆ మహనీయుని స్మరించడం, పూజించడంచడం ఎంతో అవసరమని అని ఆయన కొనియాడారు. ప్రస్తుతం సగర కులస్తులు అన్నిరంగాల్లో వెనుకబాటుకు గురయ్యారన్నారు. అందువల్ల సగర కులస్తులను ప్రభుత్వం బీసీ.డీ నుండి బీసీ.ఏలోకి చేర్చాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు.సగరులు రాజకీయంగా ఆర్థికంగా, అన్నిరంగాల్లో రాణించాలన్నారు. హక్కులను సాధించుకోవాలన్నారు.కాగా ఉదయం 8 గంటలకు స్థానిక చిత్తారమ్మ దేవాలయ ప్రాంగణంలో భగీరథ మహర్షి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది.అక్కడి నుండి ర్యాలీగా బయలుదేరి బస్టాండ్ వివేకానంద సర్కిల్ గుండా రాజేంద్రనగర్ సర్కిల్ సిద్దిపేట రోడ్డులో..త్వరలో ఏర్పాటు కానున్న భగీరథ విగ్రహం స్థలంలో విగ్రహానికి సంబంధించి భూమి పూజ చేయడం జరిగింది. అనంతరం ర్యాలీ కొనసాగింది.పట్టణ పురవీధుల గుండా జరిగిన ర్యాలీ ముగిసిన తర్వాత సుమారు 50 బైకుల మీద జిల్లా కలెక్టరేట్ కు బయలుదేరడం జరిగింది.అక్కడ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన భగీరథ జయంతి ఉత్సవాలలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సగర సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి మర్కు నగేష్ సగర,రాష్ట్ర సగర సంఘం సంయుక్త కార్యదర్శి మర్కు దత్తాద్రి సగర, జిల్లా ఉపాధ్యక్షులు దోమకొండ సిద్ధరాములు సగర జిల్లా సంయుక్త కార్యదర్శి మర్కు బాలరాజు సగర జిల్లా సలహాదారుడు దేశాయిపేట నాగభూషణం సగర, రాష్ట్ర సగర యువజన సంఘం కార్యవర్గ సభ్యులు మాసాయిపేట పోచయ్య సగర,స్థానిక సగర సంఘం రెండు బేడల అధ్యక్షులు మర్కు భూపాల్ సగర, మర్కు అజేష్ సగర,సంఘ నాయకులు దేశాయిపేట నగేష్ సగర,మర్కు సత్యం సగర,మాసాయిపేట చంద్రం సగర,మేక్కొండ ఏసుపాల్ సగర,రేవెల్లి వినయ్ సగర,రామారపు ముత్యాలు సగర, మేక్కొండ పోచయ్య సగర,మేక్కొండ గంగాధర సగర, దోమకొండ నడిపి శ్రీనివాస్ సగర,మర్కు వెంకటేష్ సగర,దేశాయిపేట మహేష్ సగర దోమకొండ పెద్ద సిద్ధ రాములు సగర,మర్కు భూమయ్య సగర రామారపు రాజేష్ సగర రామారపు ఆనంద్ సగర పొడి శెట్టి సిద్ధరాములు సగర,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా నామినేషన్..



**శివంపేట,మే 04 (సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ మండల సభ్యత సమావేశంలో భాగంగా నర్సాపూర్ లో జరిగిన సమావేశం భాగంగా శివంపేట్ మండలానికి సంబంధించిన సీనియర్ నాయకుడు అయిన తిరుపతి రాథోడ్ మండల అధ్యక్షునిగా ఎన్నిక కోసం నామినేషన్ వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ టిపిసిసి ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షులు అయిన ఆంజనేయులు గౌడ్,ఫిష్ చైర్మన్ రాష్ట్ర నాయకులు మెట్టు సాయి ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది. 2014 నుంచి ప్రస్తుతం 2025 వరకు కాంగ్రెస్ పార్టీ నమ్ముకొని పనిచేస్తున్న నాకు ఈ పార్టీ అవకాశం కల్పిస్తారని కోరుకుంటున్నానని తెలిపారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్న టూ టౌన్ ఎస్ఐ మహేందర్



**బెల్లంపల్లి,మే 04 (సూర్యరేఖ)** బెల్లంపల్లి రైల్వే స్టేషన్ ముందు అక్రమంగా గంజాయిని తరలిస్తున్న మహమ్మద్ మన్సూర్ (65)సిహెూర్,మధ్యప్రదేశ్ వ్యక్తిని పట్టుకొని అతని వద్ద నుంచి 240 గ్రాముల గంజాయిని బెల్లంపల్లి 2 టౌన్ పోలీసులు పట్టుకున్నారు.అనంతరం పంచనామా నిర్వహించిన బెల్లంపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి కేసు నమోదు చేసి రిమాండుకి తరలించడం జరిగిందని ఎస్సై మహేందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో టూ టౌన్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు

## రాజేంద్రనగర్ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన బీజేఎంసీ నాయకులు






**బండ్లగూడ,మే04(సూర్యరేఖ)** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కార్పోరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు.అనంతరం పూలపల్లి రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ...స్థానికంగా సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరామన్నారు.ఈ మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ఏ సమస్య తలెత్తినా తమ దృష్టికి తీసుకురావాలని,పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు,పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వగురు బసవేశ్వరుడు ఆదర్శనీయం





**బసవేశ్వరుడి మార్గంలో నడవాలి**
**రాజేంద్రనగర్ బీజేపీ ఇంచార్జ్**
**తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,మే04(సూర్యరేఖ)** విశ్వగురు బసవేశ్వరుడు అందరికీ ఆదర్శనీయుడని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో నిర్వహించిన విశ్వగురు బసవేశ్వర 892 జయంతి ఉత్సవాలలో ఆయన స్థానిక ముఖ్య నాయకులు,లింగాయత్ కమిటీ సభ్యులతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...సమాజాన్ని స్థాపించిన మహనీయుడు బసవేశ్వరుడని కొనియాడారు. ప్రజాస్వామ్యానికి పునాదులు వేసిన తొలి సంఘ సంస్కర్త గురు బసవేశ్వర్‌స్వామి అని,అన్ని వర్గాలకు సంక్షేమం కోసం పోరాడిన వ్యక్తి అని తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఇంత మంచి ఐక్యతతో కలిసి లింగాయత్ కమిటీ సభ్యులందరూ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు.బసవేశ్వర ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరారు. రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున విశ్వగురు బసవేశ్వర జయంతి ఉత్సవాలు జరుపుకుందామని అన్నారు.అన్ని కులాలు మతాల మహిళలకు సమానత్వం కావాలని కోరాడని,కష్టంలోనే సుఖం స్వర్గం ఉందని చెప్పిన మహానుభావుడని పేర్కొన్నారు.ఆయన చూపిన మార్గంలో నడుస్తూ రాబోయే తరాలకు వారు ఆచరించిన విధానాలు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.ఈ మేరకు అందరికీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జి.పాండు యాదవ్,రావుల భాస్కర్ నోముల సత్యం,శ్రీకాంత్ రెడ్డి సుభాష్ బీర్దర్ శ్రీకాంత్ చిన్నప్ప సంజయ్ సదానంద్ శివానంద్ పింటూ శరణు అమర్ కలప అమ్రేష్ పవన్ హరి మల్లికార్జున్ శేఖర్ నార్సింగ్ శంకర్ రెడ్డి లోకేష్ శివరాజ్ అమర్ తదితరులు పాల్గొన్నారు.

## సిల్ట్ వెహికిల్స్ ఓనర్స్ అసోషియన్ సమావేశం..




**రాజేంద్రనగర్,మే04(సూర్యరేఖ)** ప్రతి ఒక్కరూ పారిశుద్ధ్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సిల్ట్ వెహికిల్స్ ఓనర్స్ అసోషియన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ అన్నారు.ఆదివారం తెలంగాణ సిల్ట్ వెహికిల్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దళితబంధు లబ్ధిదారులు అందరూ కలిసి తెలంగాణలో జరిగే సిల్ట్ కార్టింగ్ అభివృద్ధి విషయంలో మరింత ముందుకు తీసుకువెళ్ళాలని,తెలంగాణలో సిల్ట్ కార్టింగ్ డ్రైనేజ్ లో నుంచి మట్టిని సకాలంలో ఎత్తడం విషయంలో ప్రజలకు ఇబ్బంది రాకూడదని అన్నారు.రాష్ట్ర అభివృద్ధిలో తమ వంతు పారిశుద్ధ్య విషయంలో నిబద్ధతతో పనిచేయుటకు కలిసికట్టుగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామ్ చందర్,అడ్వైజర్ జి.చంద్రయ్య జనాయా,అరింట్ల విశాల్,ఎర్రోళ్ల ప్రశాంత్,దర్గ కిషోర్,మల్లికార్జున్, నర్సింగ్ రావు,దళిత సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారుల సమస్య పరిష్కారానికి బీఆర్ఎస్ కృషి





బీఆర్ఎస్ నాయకులు

**మణికొండ,మే04(సూర్యరేఖ)** మణికొండ మున్సిపాలిటీలో వీధివ్యాపారుల సమస్యకు పరిష్కారం చూపడం జరుగుతుందని మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు.ఆదివారం భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మర్రిచెట్టు కూడలి నుంచి శివాజీనగర్ కూడలి వరకు గల స్థానిక చిరు వీధి వ్యాపారులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వీధి వ్యాపారుల సౌకర్యార్థం వారి బ్రతుకుదెరువు కోసం చేసిన వీధి వ్యాపారుల చట్టబద్ధత ప్రకారం అందరికీ ఐడెంటిటీ కార్డు ఇవ్వకపోగా కేవలం ఒకరిద్దరికి ఇచ్చారని వాపోయారు.చట్టం విషయమై వారికి సరైన అవగాహన కల్పిస్తూ ప్రభుత్వపరంగా వారికి చెందాల్సిన చట్టభద్రతతో కూడిన వారి ప్రాథమిక హక్కుల గురించి వివరించారు.చట్ట ప్రకారం వారికి సంక్రమించిన హద్దుల పరిధిలో వ్యాపారం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అందె లక్ష్మణ్ రావు ఏర్పుల శ్రీకాంత్,సంగం శ్రీకాంత్,గోరుకంటి విఠల్ యాలాల కిరణ్,షేక్ ఆరిఫ్ సుమనళిని చెరుకూరి బాలాజీ,ఎస్.రేఖ,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన నీట్

**బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**



**మెదక్,మే04(సూర్యరేఖ):** మెదక్ లో నీట్ (యుజి) పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు.జిల్లాలో ఉన్న పరీక్షా కేంద్రంను సందర్శించి,బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..నీట్ పరీక్ష రాయడానికి వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉదయం నుంచే ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని,అదే విధంగా పరీక్షా కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సెంటర్ వద్ద సిబ్బందితో కట్టుదిట్టమైన పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.పరీక్షా ముగిసి,పరీక్ష పత్రాలు స్ట్రాంగ్ రూమ్ చేరే వరకు పెట్రోలింగ్ నిర్వహిస్తూ..ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తును నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

# సేవాలాల్ గుడి నిర్మాణానికి విరాళం



**శివంపేట,మే04(సూర్యరేఖ) :** శివంపేట మండలంలోని లింగోజిగూడ తండాలో శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ గుడి నిర్మాణానికి మాలోత్ దుర్గ్య నాయక్ విరాళంగా రూ.1.16 లక్షలు విరాళం ఇచ్చారు.దీంతో తండా వాసులు యువకులు గణేష్ నాజం రమేష్ దుర్గ్య సంతోష్ శ్రీనివాస్ వేణు గోపాల్ జైసింగ్ మోహన్ నవీన్ రాజు జగన్ నరేష్ తండావాసు లందరు హర్షం వ్యక్తం చేసి అతనిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాలో దుర్గా నాయక్ మాట్లాడుతూ..గుడి నిర్మాణానికి నా వంతు సహకా రం అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో తండా పెద్దలు లాలూ దాసు బాబు హెూబియా దుర్గ్య తండావాసులు ఉన్నారు.

## గద్దర్ ఐకాన్ అవార్డు అందుకున్న అంతడుపుల నాగరాజు




**మందమర్రి,మే04(సూర్య రేఖ)** మలిదశ తెలంగాణ ఉద్యమంలో తమ ఆటపాటలతో తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేసిన ప్రజాకవులను కళాకారులను గుర్తించి సాయి అలేఖ్య సాంస్కృతిక సంఘ సేవ సంస్థ ఆధ్వర్యంలో శనివారం బిర్లా ప్లానెటోరియంలోని భాస్కర ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో మందమర్రికి చెందిన తెలంగాణ ధూమ్ ధామ్ ఫౌండర్ అంతడుపుల నాగరాజు గద్దర్ అన్న ఐకాన్ అవార్డు 2025 ను అందజేశారు. ఈ అవార్డును తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి,మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారి,టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల గద్దర్,నిర్వాహకురాలు అలేఖ్యల చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా అవార్డ్ అందుకున్న అంతడుపుల నాగరాజు మాట్లాడుతూ..ప్రజా యుద్ధ నౌక గద్దర్ అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందని,ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి





**రాజేంద్రనగర్,మే04(సూర్యరేఖ)** మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ కురుమ కూతురు వివాహ వేడుక ఘనంగా జరిగింది.శంషాబాద్ మండలం శాతంరాయిలోని రాజ్ మహల్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహానికి మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి,రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి,లు ఆదివారం హాజరై నూతన వధూవరులు మమత-మహేందర్‌లను ఆశీర్వదించారు. ఈ వేడుకకు మాజీ కార్పొరేషన్,చైర్మన్లు,మాజీ జడ్పీటీసీలు,మాజీ ఎంపీటీసీలు,వివిధ రాజకీయ పార్టీల నాయకులతో పాటు పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు నాయకులు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# రాపిడో రయ్ రయ్!

**సూర్యాపేట టౌన్ :** మనం ఒక చోటు నుంచి మరో చోటుకు వెళ్లాలంటే బస్సులేదా ఆటో, సొంత వాహనం అవసరం. కానీ ఇప్పుడు రాపిడో యాప్‌లో బుక్ చేసుకుంటే వాహనం మన ముందుకొచ్చి ఆగుతుంది. గమ్య స్థానానికి చేర్చుతుంది. ఇప్పటి వరకు నగరాలకే పరిమితమైన ఇలాంటి బైక్ ట్యాక్సీ సర్వీసులు ఇప్పుడు జిల్లా కేంద్రాలకు విస్తరించాయి. వీటి రాకతో ప్రజలకు సౌకర్యవంతమైన సేవలు అందుతున్నాయి. ప్రస్తుతం రాపిడో యాప్‌లో బైక్, ఆటో సేవలు అందుబాటులోకి వచ్చాయి. దీని ద్వారా నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతోంది.

భువనగిరి టౌన్  ఉమ్మడి జిల్లాలోని నల్లగొండ, సూర్యాపేట, భువనగిరిలో 'రాపిడో' సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఆయా పట్టణాల పరిధిలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా వెళ్లేందుకు రాపిడో యాప్ ద్వారా ఆటో, బైక్ బుక్ చేసుకుంటే చాలు మన ఇంటి దగ్గరకే ఆటో, బైక్ వచ్చి మనల్ని పికప్ చేసుకుంటాయి. అందుకు ముందుగా మనం చేయవలసిందల్లా మన సెల్‌ఫోన్‌లోని 'ప్లే స్టోర్' నుంచి 'రాపిడో' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. అనంతరం కొన్ని ఆప్షన్స్ పూరించాక అది మన సేవలకు సిద్ధమవుతుంది. మనం ఎక్కడికైనా వెళ్లాలనుకుంటే యాప్ ఓపెన్ చేస్తే వెళ్లే లోకేషన్ అడుగుతుంది. దాన్ని పూరించాక, ప్రయాణ చార్జీని తెలుపుతుంది. మనకు సమ్మతమైతే వెంటనే ఓకే ఆప్షన్ నొక్కగానే వాహనం మన దగ్గరకు ఎన్ని నిమిషాల్లో చేరుకుంటుందో తెలియజేస్తుంది. వాహనం రాగానే మనల్ని పికప్ చేసుకుని, గమ్య స్థానానికి చేరుస్తుంది. ఇది పట్టణ ప్రజల రవాణా సౌకర్యార్థం, నిరుద్యోగుల ఉపాధికి బాసటగా నిలుస్తోంది.

**నల్లగొండలో 90 వాహనాలు**

నల్లగొండ పట్టణంలో రాపిడోలో 90 వరకు వాహనాలు నడుస్తున్నాయి. పట్టణం పరిధిలో ప్రస్తుతం కేశరాజుపల్లి, ఎస్ఎల్‌బీసీ, కతాల్‌గూడ, పానగల్లు, ఎంజీ యూనివర్సిటీ వరకు ఈ సేవలు కొనసాగుతున్నాయి. డిమాండ్ పెరిగితే ఇంకా విస్తరించే అవకాశం ఉంది. రాపిడో సర్వీసులు భువనగిరి, యాదగిరిగుట్ట, బీబీనగర్ పట్టణాల్లోనూ అందుబాటులోకి వచ్చాయి. వీటి రాకతో ప్రజలకు ఎంతో సౌకర్యవంతమైన సేవలు అందుతున్నాయి. యాదిరిగుట్ట నుంచి ఎయిమ్స్ వరకు ఆటో, బైక్ సెలవు అందుబాటులో రావడంతో పాటు, బీబీనగర్ ఎయిమ్స్ నుంచి కార్లు కూడా అందుబాటులో వచ్చాయి. సూర్యాపేటలో ప్రస్తుతం రాపిడోలో 30 బైక్‌లు, 20 గాఆటో ట్యాక్సీలు నడిపిస్తున్నారు. గతంలో సూర్యాపేట పట్టణం పరిసర ప్రాంతాలు చుట్టూ ఆరు కిలోమీటర్ల వరకు రాపిడో ట్యాక్సీలు నడిపించారు. ఇప్పుడు జిల్లా కేంద్రం నుంచి 50 కిలోమీటర్ల వరకు కూడా ట్యాక్సీలు నడిస్తున్నారు. దీంతో ప్రయణికులు వారు వెళ్లే ప్రాంతానికి రాపిడో బుక్ చేసుకుంటున్నారు.



**యువతకు ఉపాధి అవకాశం**

రాపిడో యాప్ ద్వారా నిరుద్యోగ యువత ఉపాధి పొందుతోంది. ముఖ్యంగా చిన్నచిన్న ఉద్యోగాలు లేదా ప్రైవేట్ కంపెనీల్లో పనిచేసే యువత పార్ట్‌టైంగా రాపిడో యాప్ ద్వారా ప్రయాణికులను చేరవేసి ఆదాయం పొందుతోంది. ముందుగా యువత రాపిడో కెప్టెన్ అనే యాప్ డౌన్‌లోడ్ చేసుకొని వాహన వివరాలు, లైసెన్స్, మొబైల్ నంబర్లను పొందుపర్చాలి. ఎవరైతే ప్రయాణికుడిగా దగ్గరగా ఉంటారో వారికి మెసేజ్ వెళ్లడంతో క్షణాల్లో అక్కడి వెళ్లి ప్రయాణికుడిని గమ్యస్థలం చేరుస్తున్నారు. ఫుల్‌టైం పని చేసేవారు రోజుకు రూ.700 నుంచి రూ.1000 వరకు సంపాదించే అవకాశం ఉంటుంది. అయితే వీరంతా ఆ డబ్బును వారంలో రెండుసార్లు మాత్రమే తమ ఖాతా నుంచి డ్రా చేసుకోవాల్సి

## కారులో అకస్మాత్తుగా మంటలు

**మాజీ ఎంఎల్ఎ కుటుంబ సభ్యులకు తప్పిన ప్రమాదం**

**ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్ కుటుంబ సభ్యులు క్షేమం**



**ఉప్పల్,మే04(సూర్య రేఖ):** ఉప్పల్ రింగ్ రోడ్డు సమీపంలో ఆదివారం సాయంత్రం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది.తార్నాక నుంచి ఉప్పల్ వైపుకు వస్తున్న మహేంద్ర కంపెనీకి చెందిన థార్ (వెహికల్) లో అకస్మాత్తుగా మంటలు లేచాయి.డ్రైవింగ్ చేస్తున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ కుమారుడు ప్రవీణ్ గౌడ్ ఈ విషయం గమనించాడు.పొగలు,మంటలు రావడంతో వెంటనే కుటుంబ సభ్యులతో సురక్షితంగా కారు దిగి 100 డయల్ సహకారంతో పోలీసులకు సమాచారాన్ని అందించారు.అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి.నాగరాజు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు.ఫైర్ ఇంజన్ ను రప్పించి మంటలను ఆర్పించాడు.దీంతో ప్రమాదం తప్పింది. మేడిపల్లిలో కారును సర్వీసింగ్ చేయించుకుని కుటుంబ సభ్యులతో కలిసి ప్రవీణ్ కుమార్ గౌడ్ మధ్యాహ్నం నగరంలో షాపింగ్ చేసి తిరిగి ఇంటికి వస్తుండగా అకస్మాత్తుగా ఈ సంఘటన జరిగింది.రోడ్డు మధ్యలో కారు నిలిచిపోవడంతో వచ్చిపోయే వాహనాలు రోడ్డు మధ్యలో నిలిచిపోయి ట్రాఫిక్ స్తంభించింది.రెండేళ్ల క్రితం కొనుగోలు చేసిన డీజిల్ థార్ కారు సర్వీసింగ్ చేసిన రోజే ఈ ఘటన చోటు చేసుకోవడం బాధాకరంగా ఉందని ప్రవీణ్ గౌడ్ తెలిపారు.అదృష్టం వల్ల బతికి బయట పడ్డామని పేర్కొన్నారు.ప్రవీణ్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఉప్పల్ పోలీసులు తెలిపారు.

# విద్యార్థుల చూపు.. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల వైపు

**ఫలితమిస్తున్న గత బీఆర్ఎస్ ప్రభుత్వ సంస్కరణలు**

**ఏటేటా గణనీయంగా పెరుగుతున్న విద్యార్థుల ప్రవేశాలు**

**తాజాగా 28 కాలేజీల్లో ఏఈడీపీ ప్రారంభం**

**హైదరాబాద్ :** ఉన్నత విద్యలో తెలంగాణ ఆవిర్భావం అనంతరం ప్రభుత్వాలు చేపట్టిన చర్యలు, సంస్కరణలు సత్ఫలితాలనిస్తున్నాయి. ఏటేటా డిగ్రీ కాలేజీల్లో విద్యార్థుల ప్రవేశాలు పెరుగుతున్నా యి. 'దోస్త్' ప్రవేశపెట్టిన తర్వాత రాష్ట్రంలోని 136 కళాశాలల్లో గణనీయంగా పెరుగుదల కనిపిస్తున్నదని ఉన్నత విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. 2018-19లో 28,035 మంది విద్యార్థులు అడ్మిషన్లు తీసుకోగా, 2023-24 విద్యాసంవత్సరానికి 50, 477కు పెరిగాయి. అంటే ఏడేండ్లలో 22,442 మంది(80% వృద్ధి) ప్రవేశాలు పొందడమే ఇందుకు నిదర్శనమని చెబుతున్నారు.

**సీబీసీఎస్‌తో భారీగా పెరిగిన సంఖ్య..**

2019లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్(సీబీసీఎస్)ను అమల్లోకి తీసుకువచ్చింది. దీంతో ఏకంగా ఒకే ఏడాదిలో 14,250 అడ్మిషన్లు పెరిగాయి. ఆ తర్వాత సైతం గణనీయ వృద్ధి నమోదవుతూ వస్తున్నది. తాజాగా 2024-25 విద్యాసంవత్సరం నుంచి రాష్ట్రంలోని 28 డిగ్రీ కాలేజీల్లో ఐటీల తరహాలో అప్రెంటిషిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్(ఏబీఈడీ)ని అమలు చేయాలని నిర్ణయించారు. డిగ్రీ పూర్తిచేసిన వెంటనే ఉపా ధి అవకాశాలు మెరుగవుతాయని విద్యారంగ నిపుణులు భావిస్తున్నారు. మరింత మంది విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో చదివేందుకు ఆసక్తిచూపుతారని విశ్లేషిస్తున్నారు. విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు ఉన్నతా ధికారుల ఆదేశాలతో అధికారులు చర్య లు తీసుకుంటున్నారు. విద్యార్థులు చదువు కొనసాగిస్తున్న సమయంలోనే కోర్సులకు సంబంధించి నైపుణ్యాలపై సాంకేతిక శిక్షణ ఇస్తున్నారు. బీకాం(బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్), బీఎస్సీ (టూరిజం అండ్ హాస్పిటాలిటీ ఆపరేషన్స్), బీఎస్సీ డిజిటల్/ఇండస్ట్రీయల్ ఎలాక్ట్రానిక్స్, బీఎస్సీ (మార్కెటింగ్ అండ్ సేల్స్), బీఎస్సీ(ఫార్మాస్యుటికల్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్ అండ్ క్వాలిటీ), బీబీఏ (కాంటెంట్ అండ్ క్రియేటివ్ రైటింగ్) కోర్సుల్లో ఈ అవకాశం కల్పించారు.



## కాలనాగులా కాటేస్తున్న కాంగ్రెస్

## వై సతీష్ రెడ్డి



హైదరాబాద్ : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత రెడ్డి తెలంగాణ రెయిజింగ్ అంటూ పబ్లిసిటీ చేసుకుంటూ రాష్ట్రాన్ని మాత్రం తిరోగమన దిశలో తీసుకెళ్తున్నారు అని రెడ్కో మాజీ చైర్మన్, బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీష్ రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగమే దీనికి నిదర్శనం అని పేర్కొన్నారు. సాధారణంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో విద్యుత్ వినియోగం ఏటా 10 నుంచి 20 శాతం పెరుగుతూ పోతుంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో అలాగే పెరుగుతూ పోయింది. కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక.. విద్యుత్ వినియోగం నానాటికి తగ్గుతూ పోతోంది. 2024తో పోలిసతే 2025లో భారీగా విద్యుత్ వినియోగం తగ్గింది. 2024 మే 1న 10,879 మెగావాట్ల వినియోగం జరిగితే 2025 మే 1 న 9,811 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరిగింది. అంటే 1068 మెగావాట్లు తగ్గింది అని సతీష్ రెడ్డి పేర్కొన్నారు. ఇక గతేడాది మే 2 న 10,218 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరిగితే ఈ ఏడాది అది 9877 మెగావాట్లకు పడిపోయింది. అంటే 341 మెగావాట్లు తగ్గిం. గతేడాది మే 3న 9,290 మెగవాట్ల విద్యుత్ వినియోగించగా.. ఈ సారి అది 8510 మెగవాట్లకు పడిపోయింది. అంటే 780 మెగావాట్లు తగ్గింది. ఇలా రోజు రోజుకు విద్యుత్ వినియోగం తగ్గుతూ పోతోంది. కాంగ్రెస్ విధానాలతో కొత్త పరిశ్రమలు రావడం లేదు. కాంగ్రెస్ కమీషన్ల కక్కుర్తితో ఉన్న కంపెనీలు కూడా మనుగడ సాగించే పరిస్థితి లేకుండా పోయింది. కరెంటు కోతలు మొదలయ్యాయి. నిర్మాణ రంగం పూర్తిగా కుప్పకూలిపోయిం ది. హైడ్రా దెబ్బకు రియల్ ఎస్టేట్‌తో సహా నిర్మాణ రంగం పూర్తిగా నిర్వీర్యమైపోయింది. కొత్త ప్రాజెక్టులు మొదలు పెట్టాలంటే రియల్టర్లు%ా% వాటిని కొనాలంటే ప్రజలు బయపడే పరిస్థితి తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. రైతుసంక్షేమ పథకాలను బంద పెట్టి.. వ్యవసాయ రంగాన్ని కుదేలు చేసింది. దీంతో మళ్లీ పొలాలు బీడుబారుతున్నాయి సతీష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ వైపు కాంగ్రెస్ నాయకులేమో తెలంగాణ రెయిజింగ్ అని గొప్పలు చెప్పుకుంటున్నారు. కానీ వాస్తవ పరిస్థితులు మాత్రం తెలంగాణ ఫాలింగ్ అని.. తెలంగాణ కుప్పకూలుతోందని స్పష్టం చేస్తున్నాయి. అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే రాష్ట్రాన్ని ఇలా తిరోగమన దిశలోకి తీసుకెళుతోంది కాంగ్రెస్ ప్రభుత్వం. అబద్దాలతో ప్రజలను మభ్యపెడుతూ.. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తూ.. ప్రతీదానికి బీఆర్ఎస్ ను బూచిగా చూపిస్తూ ప్రజల దృష్టి మరల్చేందుకు శతవిధాలా ప్రయత్నాలు చేస్తోంది. కానీ కాంగ్రెస్ తప్పులు లెక్కలతో సహా కనిపిస్తున్నాయి. తెలంగాణ తిరోగమనంలోకి వెళ్లిపోతోందని.. మళ్లీ సమైక్య రాష్ట్రంలో చూసిన చిమ్మచీకటి రోజులు రావడానికి ఎన్నో రోజులు పట్టేలా లేదనేది కూడా అర్థమవుతోంది. కాంగ్రెస్ అంటేనే కరెంటు కోతలు.. కాంగ్రెస్ అంటేనే కన్నీళ్లు.. కాంగ్రెస్ అంటేనే కష్టాలు అనేది మరోసారి రుజువు అవుతోంది. వీటన్నింటికి ప్రజలు తప్పకుండా సమాధానం చెబుతారు. కాలనాగులా తెలంగాణను కాటేస్తున్నా కాంగ్రెస్ తలమీద కొట్టి పాతాళంలో పాతిపెట్టే రోజులు కూడా దగ్గరలోనే ఉన్నాయని సతీష్ రెడ్డి ధ్వజమెత్తారు.


# అద్దెకు ఇల్లు పేరుతో.. మేనత్త సొమ్ముకు మేన కోడలి పథకం

**హైదరాబాద్:** వారాసిగూడ చోరీ కేసులో ట్విస్ట్ చోటు చేసుకుంది. ఒక మహిళను కట్టేసి ఆమె ఒంటిపై ఉన్న నగలతో పాటు సొమ్మును అపహరించుకుని వెళ్లిన ఘటనలో మేనకోడలే నిందితురాలిగా తేలింది. మేనత్త సొమ్మును కాజేయాలని మేనకోడలు జ్యోతి పథకం రచించి ఆ ఇంటికి యువకుడ్ని పంపించి చోరీకి పాల్పడేలా పురిగొల్పింది. ఈ కేసులో జ్యోతిపాటు మరో ఇద్దరు నిందితుల్ని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. కాగా, గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి యజమానురాలిని కట్టేసి నగలు, నగదుతో ఉడాయించిన సంఘటన వారాసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుం ది. ఎస్సై సుధాకర్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పార్శిగుట్టలోని ఓ ఇంట్లోని మొదటి అంత స్తులో పారిజాతం (56) అనే మహిళ నివాసముంటోంది. శుక్రవారం మధ్యాహ్నం ఆమె ఇంటికి వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఇల్లు అద్దెకు కావాలంటూ ఇంట్లోకి చొరబడ్డారు. తలుపులు గ యపెట్టి ఆమెను కత్తితో బెదిరించి కుర్చీలో కట్టేశాడా ఇంట్లో ఉన్న 30 గ్రాముల బంగారు నగలు, 6 మే నగదు, సెల్ ఫోన్ ను తీసుకుని పరారయ్యారు. కొ సేపటికి కట్లు విప్పుకుని బయటికి వచ్చి పారిజాతం చుట్టుపక్కల వారికి విషయం చెప్పింది స్థానికులతో కలిసి శుక్రవారం సాయంత్రం ఆమె వారాసిగూడ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై దర్యాప్తు చేపట్టగా మేనకోడలే నిందితురాలు అయ్యింది.



# ఎట్టకేలకి నితిన్ తమ్ముడు రిలీజ్‌పై క్లారిటీ వచ్చేసింది

నితిన్ ఒకప్పుడు వరుస సినిమాలతో ప్రేక్షకులని ఎంతగా అలరించే వారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన సినిమాలు కూడా మంచి హిట్స్ అయ్యేవి. కాని ఈ మధ్య ఆయన చేసిన ప్రయోగాలు ఫలించడం లేదు. నితిన్ కెరీర్ లో ఫ్లాప్స్ కొత్తేమి కాదు. ఒక దశలో కెరీర్ ముగిసింది అనుకున్న టైమ్ లో ఒక్కసారిగా బౌన్స్ బ్యాక్ అయి మంచి హిట్స్ దక్కించుకున్నాడు. ఇటీవల విడుదలైన 'రాబిన్ హుడ్' చిత్రం మంచి హిట్ దక్కించుకుంటుంది అని అందరు అనుకున్నారు. కాని అది కూడా నిరాశపరిచింది.. ఇప్పుడు ఆయన చేస్తున్న 'తమ్ముడు' సినిమా అంచనాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతోంది. తమ్ముడు చిత్రాన్ని స్టార్ నిర్మాత దిల్ రాజు భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్, కమర్షియల్ ఎలిమెంట్స్‌తో రూపొందుతున్న ఈ సినిమా ప్రేక్షకులని తప్పక ఆకట్టుకుంటుందని అంటున్నారు. 'వకీల్ సాబ్'తో మంచి డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్న వేణు శ్రీరామ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. తమ్ముడు చిత్రంలో నితిన్, సీనియర్ నటి లయ అక్క పాత్రల్లో కనిపించనున్నారు. కాంతార ఫేమ్ సప్తమి గౌడ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఓ కీలక యాక్షన్ ఎపిసోడ్ కోసం రెండు కోట్ల రూపాయల బడ్జెట్ వేశారన్న వార్తలు కూడా హాట్ టాపిక్ అయ్యాయి. ఈ సినిమా రిలీజ్ డేట్ పై కొంత కాలంగా సస్పెన్స్ ఉంది. ఇప్పుడు, అప్పుడు అంటూ వార్తలు తెగ వైరల్ కాగా, అన్ని అనుమానాలకు తెరదించుతూ మూవీ టీమ్ రిలీజ్ డేట్ ను ప్రకటించింది. మూవీ డైరెక్టర్ వేణు శ్రీరామ్ పుట్టిన రోజు సందర్భంగా ఓ స్పెషల్ వీడియో విడుదల చేస్తూ.. జులై 4న రిలీజ్ డేట్ ను ప్రకటించారు.



# మహేష్ హీరోయిన్‌కి త్వరలో తల్లి కాబోతుందంటూ ప్రచారం

మహేష్ బాబు నటించిన నాని చిత్రంలో కథానాయికగా నటించి తెలుగు ప్రేక్షకులని అలరించిన అందాల ముద్దుగుమ్మ అమీషా పటేల్. చూడ చక్కని అందం, ఆకట్టుకునే అభినయంతో ఈ అమ్మడు బాలీవుడ్‌లోను అనేక సూపర్ హిట్ చిత్రాలలో నటించింది. 49 ఏళ్ల వయస్సు వచ్చిన కూడా ఈ అమ్మడు ఇంకా పెళ్లి చేసుకోలేదు. స్టిల్ బ్యాచిలర్. అయితే ఈ వయస్సులో కూడా తాను పెళ్లి చేసుకోకపోవడం పట్ల ఎలాంటి బాధలేదని అంటుంది. పెళ్లికి ఎప్పుడు తను ప్రాధాన్యత ఇవ్వలేదని, తన పనిని ఎక్కువగా ఇష్టపడతానని అంటుంది. రిలేషన్ షిప్ లోకి ఎంటర్ కావాలంటే దానికి కొంత సమయం కేటాయించాలి. అలానే కొంత ఇంత ఇంట్రెస్ట్ కూడా ఉండాలి. ఇప్పుడు అవి రెండు తనకి లేవని అమీషా పేర్కొంది. తనలాంటి సక్సెస్ ఫుల్ ఉమెన్, ఇండిపెండెంట్ ఉమెన్‌తో ఏ పురుషుడైనా జీవించడం అంత సులభం కాదని కూడా అమీషా చెప్పారు. తన జీవితం ఇప్పటికే పూర్తి అయిందని, తన గురించి తనకు నమ్మకం ఉందని, కాబట్టి ఇప్పుడు తనకు జీవిత భాగస్వామి అవసరం లేదని అమీషా అంటుంది. బయట నుండి వచ్చి బాలీవుడ్‌లో మంచి స్థానం సంపాదించుకున్నందుకు గర్వంగా ఉందని అంటుంది. తాజాగా అమీషా పటేల్‌కి సంబంధించిన ఓ వార్త ఇప్పుడు నెట్టింట హల్‌చల్ చేస్తుంది.తాను త్వరలో తల్లి కాబోతుంది అంటూ సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం నడుస్తుంది. అందుకు కారణం ఇటీవల దుబాయ్‌లో విహారయాత్రకు వెళ్లినప్పుడు దిగిన కొన్ని ఫొటోలు ,వీడియోలు సోషల్ మీడియాలో షేర్ చేసింది. అందులో ఆమె పొట్ట కాస్త ఉబ్బినట్టుగా కనిపించడంతో అమీషా గర్భవతి అని అంటున్నారు. ముఖ్యంగా, ఆమె ఒక వీడియోలో ఆకుపచ్చ రంగు బికినీ వేసుకొని ఉండగా, అందులో ఆమె బేబీ బంప్ లుక్‌తో కనిపించింది. దీంతో ఆమె ప్రగ్నెంట్ అనే వార్తలు మరింత ఊపందుకున్నాయి. అంతేకాకుండా, ఆమె ఒక సందర్భంలో డ్రింక్ కోసం గ్లాసు పైకెత్తినప్పుడు వైన్ కాకుండా నీరు త్రాగడంతో అనుమానాలు బలపడ్డాయి. దీంతో నెటిజన్స్ కొన్ని క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. పెళ్లి కాకుండానే తల్లి అయిందంటూ తెగ ప్రచారాలు చేస్తున్నారు. అయితే అమీషా పటేల్ వ్యక్తిగత జీవితం ఎప్పుడూ హాట్ టాపిక్ అవుతూనే ఉంటుంది. గతంలో ఆమె నిర్వాన్ బిర్లాతో డేటింగ్ చేస్తోందనే వార్తలు వచ్చిన దానిపై స్పందించింది లేదు. ఇక తెలుగులో అమీషా పటేల్ బద్రి, నాని లాంటి చిత్రాల్లో నటించింది.






# అమెరికాలో రానా సందడి.. హాలీవుడ్ దిగ్గజాలతో భేటీ!

టాలీవుడ్ హీరో రానా నాయుడు యూఎస్‌లో సందడి చేశారు. ఇటీవల డబ్ల్యూడబ్ల్యూఈ రేజ్లింగ్ మేనియాలోనూ కనిపించారు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న రానా మియామి గ్రాండ్ ప్రిక్స్ వీకెండ్ ఈవెంట్‌కు హాజరయ్యారు. అక్కడే హాలీవుడ్‌లో ప్రముఖ సంగీత దిగ్గజాలైన 50 సెంట్, ఆ?స్కార్ విజేత అయిన గూడింగ్ జూనియర్‌తో ముచ్చటించారు. దీనికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇండియాకు చెందిన లోకా లోకా పార్టీ సంస్థ ఏర్పాటు చేసిన ఈవెంట్‌కు రానా హాజరయ్యారు. ఈ నేపథ్యంలోనే లోకా లోకా సంస్థకు సహా వ్యవస్థాపకుల్లో ఒకరైన రానా దగ్గుబాటి ఈవెంట్‌లో సందడి చేశారు. ఈ కంపెనీకి హర్ష వడ్లమూడి, సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ కలిసి ముగ్గురు ఈ సంస్థకు కో ఓనర్స్‌గా ఉన్నారు. అమెరికా మార్కెట్లో తమ సంస్థ విస్తరణ కోసమే రానా అక్కడికి వెళ్లినట్లు తెలుస్తోంది. రానా చొరవతో అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ లైఫ్ స్టైల్ బ్రాండ్‌గా లోకా లోకా సంస్థ మరింత బలోపేతం కానుంది. ఈ సందర్భంగా వ్యాపారం, వినోదం, క్రీడల ప్రపంచానికి నిలయమైన మియామిలో రానా దగ్గుబాటి స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచారు.



# 'హరి హర వీరమల్లు' ఫైనల్ షెడ్యూల్ కోసం పవన్ రెడీ



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న 'హరి హర వీరమల్లు' చిత్రం చారిత్రక నేపథ్యంలో రూపొందుతోంది. 'రూల్స్ రంజన్' ఫేమ్ జ్యోతి కృష్ణ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. రెండు భాగాలుగా రానున్న ఈ సినిమా మొదటి భాగం 'హరిహర వీరమల్లు పార్ట్ 1: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, వీడియో గ్లింప్స్, పాటలతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. మొదటి భాగం చిత్రీకరణ దాదాపు ముగింపు దశకు చేరుకుంది. అయితే, పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో బిజీగా ఉండటం వల్ల మిగిలిన చిత్రీకరణ వాయిదా పడుతూ వచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు మళ్ళీ ఈ చిత్ర షూటింగ్ ప్రారంభం కానుంది. తాజా సమాచారం ప్రకారం, పవన్ కళ్యాణ్ మే 4 నుండి షూటింగ్‌లో పాల్గొనబోతున్నట్లు తెలుస్తుంది. మే 7-8 తేదీలలో షూటింగ్ పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఆ తర్వాత పోస్ట్ ప్రొడక్షన్ పనులు ప్రారంభించనున్నారు. ఈ సినిమాలో మొత్తం 6 యాక్షన్ సీక్వెన్స్‌లు ఉండగా, 20 నిమిషాల నిడివి గల ఒక యాక్షన్ సీక్వెన్స్‌ను పవన్ కళ్యాణ్ స్వయంగా రూపొందించారు. ఈ సీక్వెన్స్‌లో 1100 మంది పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ స్టూడియోలో 61 రోజుల పాటు చిత్రీకరించారు. దీని కోసం పవన్ ఎంతో కష్టపడ్డారని, అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్లతో చర్చించారని దర్శకుడు తెలిపారు. సినిమా మొత్తంలో ఇదే హైలైట్ కానుందని ఆయన పేర్కొన్నారు. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటులు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. సంగీత దిగ్గజం ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి సంగీతం మరియు నేపథ్య సంగీతం అందిస్తున్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,